ఖుర్ఆన్, మన ఆఖరి ప్రవక్త, వారి అనుచరుల మరియు మన మహాత్ముల విజ్ఞాన వాహకం

మాస పత్రిక

పైగామ్ ఎ హిదాయత్

(దైవ సందేశం)

Volume 2 Issue 5 May 2014

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్

నాజిమ్, ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

మెంబర్ షిప్ వివరాలు

సంచిక వెల: 20/- సంవత్సర రుసుము: 200/-

బ్యాంకు ఎకౌంట్ పేరు: MOHD ABDUL QAVI

బ్యాంకు ఎకౌంట్ నెంబరు: 035210011034204

బ్యాంకు పేరు మరియు బ్రాంచి: ANDHRA BANK, MALAPET BRANCH

మెంబర్ షిప్ రుసుమును మనీ ఆర్డరు చేయదలచిన వారు ఈ అడ్రసుకు పంపించగలరు

Paigam e Hidayath, C/o. Idara Ashraful Uloom, 17-1-391/2/A, Khaja Bagh, Saidabad, Hyderabad-59. Phone: 040-24070681, 7702234385

నేను, ముహమ్మద్ అబ్దుల్ ఖవీ, ప్రింట్‌లైన ప్రింటర్స్ నుండి ఈ పత్రికను ముద్రించి ఇదారా అష్రఫుల్ ఉలూమ్ ట్రస్ట్ హైదరాబాద్ తరుపున ప్రవేశ పెడుతున్నాను.

Published at 17-1-391/M/13, Khaja Bagh Colony, Saidabad, Hyderabad-500059
Phone: 040-24070681, Fax: 040-24071131, Cell: 7702234385

www.idara.info E-mail: paigamehidayath@yahoo.com

విషయ సూచిక

1. ఖుర్ఆన్ ప్రవచనాలు ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్) 5
2. జీవిత చరిత్ర ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్) 12
3. కాదియానియత్–3 ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్) 16
4. ఇస్లామీ చరిత్ర–12 19
5. పెళ్ళి–ఇస్లామీ పరిభాషలో 2.3 ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్) 21
6. దర్సె ఖుర్ఆన్ ముహమ్మద్ తకీ ఉస్మానీ సాహబ్ (దామత్) 24
7 జికిరె హబీబ్ ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్) 31
8. షాదీ–2.1 ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్ (దామత్) 33
9. హమారె బడె–హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా 36
12. ఔలాద్ కీ తర్బియత్ ముఫ్తీ ఎహ్మద్ అలీ ఖాస్మీ 52
15. **ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైద్య జ్ఞానం 11**
16. **ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉపదేశాలు 15, 18**
17. **అల్లాహ్ యొక్క ప్రవచనాలు 23**
18. **ముఖ్యమైన సందేశాలు 30**

<u>ఉత్తర ప్రత్యుత్తరాల కోసం సంప్రదించండి</u>

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్, 17–1–391/2/79/అ, ఖాజా బాగ్ కాలనీ, సయీదా బాద్, హైదరాబాదు–500059.

ఫోను: 040–24070681, 7702234385

నోటు: ఇస్లామ్ మతానికి సంబంధించి ఎటువంటి సందేహాలకైననూ మరియు మన జీవితానికి సంబంధించిన విషయాల పై సందేహాలనూ రాత పూర్వకంగానైనా లేక ఫోను ద్వారానైనా అడగవచ్చు. మీరు కోరిన దాని బట్టి జవాబులను పత్రికలో ప్రచురించబడతాయి లేక మీరు కోరితే ఫోనులోనే సందేహాలను నివృత్తి చేయబడతాయి. ఫోను నెంబర్లు: 9030557865, 9848097866, 7702234385

ఖుర్ఆన్ ప్రవచనాలు

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్‌బరకాతుహుమ్

సూరతుల్ ఫజర్ سورة الفجر

ఈ సూరహ్ మక్కీ అంటే మక్కా నగరములో అవతరించింది. ఖుర్ఆన్ వరుస క్రమం ప్రకారము 89వది. ఇందులో 30 ఆయత్‌లు మరియు 1 రుకూ ఉన్నాయి.

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్. بسم الله الرحمن الرحيم

అనంత కరుణామయుడు మరియు అత్యంత దయామయుడైన అల్లాహ్ పేరుతో మొద–లుపెడుతున్నాను.

والفجر

1. వల్ ఫజ్ర్, ఫజర్ సమయం పై ప్రమాణం,

وليال عشر

2. వ లయాలిన్ **అ**ష్ర్, మరియు (ఆ) పది రాత్రిళ్ళ పై (ప్రమాణం), (1)

(1) ఫజర్ సమయం (అంటే సూర్యోదయ సమయం) ప్రపంచంలో ఒక కొత్త ఉరవడిని తీ-సుకు వస్తుంది. అందుకే ఆ సమయం పై ప్రమాణం చేయబడింది. కొందరు పండితులు, ఈ ఆయత్ యొక్క వివరణలో ప్రాతః కాల సమయం అంటే 10, జిల్ హజ్జ యొక్క సూ-ర్యోదయ సమయానిగా పేర్కొన్నారు. మరియు పది రాత్రులంటే, జిల్ హజ్జ నెల యొక్క మొదటి పది రాత్రులు. అల్లాహ్ తఆలా ఆ రాత్రులకు ప్రత్యేకమైన పవిత్రతను ప్రసాదిం-చారు. మరియు ఈ రాత్రులలో ప్రార్ధనలు చేస్తే ఎన్నో పుణ్యాలు లభిస్తాయి.

والشفع والوتر

3. వష్ షఫ**ఇ** వల్ వత్ర్,

మరియు సరి సంఖ్య మరియు బేసి శంఖ్య (పై ప్రమాణం) (2)

(2) ఇక్కడ సరి సంఖ్య అంటే 10, జిల్ హిజ్జ యొక్క రోజు మరియు బేసి శంఖ్య అంటే 9, జిల్ హజ్జ రోజు అని అర్ధం. ఈ రోజుల పై ప్రమాణం చేయడం వెనుక అర్ధం ఆ రోజుల

యొక్క ప్రాముఖ్యతను తెలియచేయడమే.

وَالَّيْلِ اِذَا يَسْرِ ۚ

4. వల్ లైలి ఇజా యస్‌ర్.

మరియు రాత్రి వెళ్ళిపోవడానికి సిద్ధంగా ఉందో (దాని పై ప్రమాణం చేసి తెలియచే
–సేది ఏమిటంటే పరలోకంలో ప్రతిఫలం మరియు శిక్ష తప్పక లభిస్తాయి) (3)

(3) అంటే ఎప్పుడైతే రాత్రి అయిపోతూ ఉంటుందో. ఈ రోజుల యొక్క పగలు మరియు రాత్రిళ్ళ ప్రస్తావన ఎందుకు చేసారంటే, అరబ్బులు కూడా వీటిని పవిత్రంగా భావించేవారు. ఈ రోజులలోని పగలు మరియు రాత్రిళ్ళకు పవిత్రత దానంతట అదే రాలేదు, మన ప్రభువైన అల్లాహ్ తఆలా వీటికి ప్రసాదించారు. ఇంకా ఈ పవిత్రతను ప్రసాదించడమనేది అల్లాహ్ యొక్క సామర్థ్యం గురించి చెబుతుంది. మరియు అటువంటి సామర్థ్యం గల అల్లాహ్, మంచి వారితో మరియు చెడ్డ వారితో ఒకే రకంగా ప్రవర్తించరు. కాకపోతే పుణ్యాత్ములకు బహుమతులు ఇవ్వబడతాయి మరియు చెడ్డ వారికి శిక్షలు ఇవ్వబడతాయి. అందుకే ఈ సూరత్‌లో ఈ రెండు విషయాలను ఎంతో సమర్థంగా వివరించడం జరిగింది.

هَلْ فِيْ ذٰلِكَ قَسَمٌ لِّذِيْ حِجْرٍ ۚ

5. హల్ ఫీ జాలిక కొసముల్లజీ హిజ్ర్

తెలివిగలవానికి ఈ (చేసిన) ప్రమాణాలు (అర్థం అవడానికి) సరిపోతాయా లేదా?

اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِعَادٍ ۙ

6. అలమ్ తర కైఫ ఫఅల రొబ్బుక బి ఆద్,

మీరు చూడలేదా? మీ ప్రభువు ఆద్(జాతి)ని ఏమి చేసారో?

اِرَمَ ذَاتِ الْعِمَادِ ۙ

7. ఇ రొమ జాతిల్ ఇమాద్,

పెద్ద పెద్ద స్తంభాలు (భవనాలు) గల ఇరమ్ అనే జాతి వారిని (ఏమి చేసారో చూడలేదా?), (4)

(4) 'ఇరమ్' ఆద్ జాతి యొక్క పూర్వీకుల పేరు. అందుకే ఇక్కడ ప్రస్తావించిన ఆద్ యొక్క శాఖను ఆద్ ఎ ఇరమ్ అని అంటారు. మరియు వారిని స్తంభాల వారు అని ఎందుకు అన్నారంటే వాళ్ళు చాలా చాలా పొడుగుగా ఉండేవారన్నమాట. అందుకే ముందు వచ్చే

ఆయత్‌లలో వారి గురించి, ఇటువంటి వారు ఇంక ఎక్కడా సృష్టించబడలేదు అని చెప్పడం జరిగింది. మరియు కొంత మంది పండితులు, వారు తమ భవనాలను పెద్ద పెద్ద స్తంబాల -తో కట్టేవారని అందుకే వారిని స్తంభాలవారు అని అనడం జరిగింది అని వివరణ ఇచ్చారు. వీరి వద్దకు హ్రజత్ హూద్ అలైహిస్సలామ్ గారిని ప్రవక్తగా పంపించడం జరిగింది. ఈ సం-ఘటనల యొక్క సవివరణ సూరతుల్ అత్‌రాఫ్ (65:7) మరియు సూరతుల్ హూద్ (50 :11) లో ఇవ్వబడింది.

الَّتِىْ لَمْ يُخْلَقْ مِثْلُهَا فِى الْبِلَادِ ۝

8. అల్లతీ లమ్ యుఖ్‌లక్ మిస్‌లుహా ఫిల్ బిలాద్,

వారిలా ఈ ప్రపంచంలో మరే ఇతర జాతి సృష్టించబడలేదు?

وَثَمُوْدَ الَّذِيْنَ جَابُوا الصَّخْرَ بِالْوَادِ ۝

9. వ సమూదల్లజీన జాబుస్ సాఖ్‌ర బిల్ వాద్,

మరియు ఎవరైతే (కొండ)కోనలలోని పెద్ద పెద్ద బండరాళ్ళను తొలిచారో,ఆ సమూ –ద్ జాతిని ఏమి చేసారో (చూడలేదా) (5)

(5) సమూద్ జాతి వాళ్ళు కొండకోనలలోని పెద్ద పెద్ద బండరాళ్ళను తొలిచి వాటిలోనే పె -ద్ద పెద్ద భవనాలను కట్టుకునేవారు. వారి వద్దకు హ్రజత్ సాలెహ్ అలైహిస్సలామ్ గారిని ప్ర -వక్తగా పంపించడం జరిగింది. వారి గురించి తెలుసుకోవడానికి సూరతుల్ అత్‌రాఫ్ (73:7) చూడండి.

وَفِرْعَوْنَ ذِى الْاَوْتَادِ ۝

10. వ ఫిర్‌ఔన జిల్ అవ్‌తాద్,

మరియు మేకుల ఫిర్‌ఔన్‌ని ఏమిచేసారో (చూడలేదా)? (6)

(6) ఫిర్‌ఔన్‌ను మేకులవాడని ఎందుకు ప్రస్తావించారంటే, వాడు ఎవరినైనా శిక్షించాలనుకు -ంటే చేతులకు మరియు కాళ్ళకు మేకులు దించేవాడు.

الَّذِيْنَ طَغَوْا فِى الْبِلَادِ ۝

11. అల్లజీన తొగౌ ఫిల్ బిలాద్,

వీళ్ళందరూ ప్రపంచంలోని దేశాలలో తలబిరుసుతనాన్ని ఎన్నుకున్నారు,

فَاَكْثَرُوْا فِيْهَا الْفَسَادَ ۝

12. ఫ అక్సరూ ఫీహల్ ఫసాద్, వీటిలో ఎక్కువగా దౌర్జన్యాన్ని చేశారు,

فَصَبَّ عَلَيْهِمْ رَبُّكَ سَوْطَ عَذَابٍ

13. ఫ సొబ్బ **అ**లైహిమ్ రొబ్బుక శౌతొ **అ**జాబ్.

అందుకే, మీ ప్రభువు వారి పై శిక్ష వేసాడు.

إِنَّ رَبَّكَ لَبِالْمِرْصَادِ

14. ఇన్న రొబ్బక ల బిల్ మిర్సోద్.

నమ్ము! మీ ప్రభువు అందరి పై ఒక కన్ను వేసి ఉన్నాడు (అంటే అందరినీ చూస్తు-న్నాడు)

فَأَمَّا الْإِنسَانُ إِذَا مَا ابْتَلَاهُ رَبُّهُ فَأَكْرَمَهُ
وَنَعَّمَهُ فَيَقُولُ رَبِّي أَكْرَمَنِ

15. ఫ అమ్మల్ ఇంసాను ఇ**జా** మబ్తలాహు రొబ్బుహూ ఫ అక్రమహూ వ న**త్** **అ**మహ్, ఫ యకూలు రొబ్బీ అక్రమన్.

కానీ మనిషి ఎటువంటి వాడంటే, ఎప్పుడైతే తన ప్రభువు తనను పరీక్షిస్తాడో మరి-యు అతడికి గౌరవ ప్రతిష్టలను ఇస్తాడో, అప్పుడు "నా ప్రభువు నన్ను గౌరవంగా చూసుకున్నాడు" అని అంటాడు

وَأَمَّا إِذَا مَا ابْتَلَاهُ فَقَدَرَ عَلَيْهِ رِزْقَهُ
فَيَقُولُ رَبِّي أَهَانَنِ

16. వ అమ్మా ఇ**జా** మబ్తలాహు ఫ**కొ**దరొ **అ**లైహి రిజ్**కొ**హూ, ఫ య**కూ**లు రొబ్బీ అహానన్.

మరియు (అలా కాక) అతడిని పరీక్షిస్తాడో మరియు అతడికున్న వాటి నుండి (సి-రి సంపదలు మరియు ఉపాధి) తగ్గిస్తాడో, అప్పుడు "నా ప్రభువు నన్ను అగౌరవప రిచాడు" అని అంటాడు.

كَلَّا بَل لَّا تُكْرِمُونَ الْيَتِيمَ

17. కల్లా బల్లా తుక్రిమూనల్ యతీమ్,

ఎటువంటి పరిస్థితులలో అలా కాదు(7) – ఇంతే కాదు, ఇంకా నీవు అనాధలను కూడా గౌరవించవు,

(7) అల్లాహ్ తాలా సిరి సంపదలు మరియు ఉపాధిని తన ఇష్టప్రకారం మానవుల మధ్య విభజించారు. అందుకే సిరి సంపదలు మరియు ఉపాధిలో తక్కువయితే అది అగౌరవమని భావించడం కూడా తప్పే. అంతే కాక సిరి సంపదులు మరియు ఉపాధి ఎక్కువ అయితే వాటిని తన గౌరవంగా భావించడం కూడా తప్పే. ఎందుకంటే, ఈ ప్రపంచంలో పుణ్యా - త్ములు కాని అవిశ్వాసులకు కూడా సిరి సంపదలు మరియు ఉపాధి ఎక్కువగా ఇచ్చి ఉన్నా డు.

وَلَا تَحٰٓضُّوْنَ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ۝

18. వలా **తహోజ్జూన అలా తొఆమిల్** మిశ్కీన్,

మరియు పేదవారికి అన్నం తినిపించమని ఒకరిని మరొకరు ప్రోత్సహించుకోరు కూడా,

وَتَاْكُلُوْنَ التُّرَاثَ اَكْلًا لَّمًّا ۝

19. వ తత్ కులూనత్ తురాబ అక్లల్ లమ్మా,

మరియు మీరాస్‌గా వచ్చిన సొమ్మును కూడబెట్టి మరీ తినేస్తారు. (8)

(8) మీరాస్ అంటే చనిపోయిన తరువాత ఇస్లామ్ ఆదేశాల ప్రకారం చనిపోయిన వారి సి -రిసంపదలను చేసుకునే వాటాలు. ఇక్కడ బలహీనుల మీరాస్‌ను కూడా లాక్కుని తినేస్తా- రు అని చెప్పబడింది.

وَّتُحِبُّوْنَ الْمَالَ حُبًّا جَمًّا ۝

20. వ **తుహిబ్బూనల్** మాల **హుబ్బన్**౦ జమ్మా.

మరియు డబ్బు సిరిసంపదలంటే పడి చస్తావు.

كَلَّآ اِذَا دُكَّتِ الْاَرْضُ دَكًّا دَكًّا ۝

21. కల్లా ఇజా దుక్కతిల్ అర్జు దక్కన్౦ దక్కా,

కచ్ఛితంగా అలా కాదు, ఎప్పుడైతే భూమిని దంచి దంచి పిండిగా చేయబడుతుందో

وَّجَآءَ رَبُّكَ وَالْمَلَكُ صَفًّا صَفًّا ۝

22. వజా అ రొబ్బుక వల్ మలకు సొఫ్ఫన్‌ సొఫ్ఫా.

మరియు నీ ప్రభువు మరియు దైవదూతలు వరుసలు కట్టి వస్తారు (ప్రళయదినాన ఏర్పరిచే మైదానానికి, హషర్ కా మైదానానికి)

وَجِايْٓءَ يَوْمَئِذٍۭ بِجَهَنَّمَ ۙ يَوْمَئِذٍ يَّتَذَكَّرُ الْاِنْسَانُ وَاَنّٰى لَهُ الذِّكْرٰى ﴿٢٣﴾

23. వజీఅ యౌమఇజిమ్‌ బిజహన్నమ్, యౌమఇజియ్‌ యత**జ**క్కరుల్ ఇంసాను వ అన్నా లహు**జ్ జి**క్‌రా.

మరియు ఆ రోజు నరకాన్ని ముందు ఉంచడం జరుగుతుంది, అప్పుడు మనిషికి తె-లిసి వస్తుంది, మరియు అప్పుడు తెలిసి వచ్చినప్పటికీ కలిగే లాభమేమిటి? (9)

(9) అప్పుడు అంటే నరకాన్ని అందరి ముందు తెచ్చిన తరువాత ఎవరైనా ఇస్లాం పై విశ్వా-సం తెచ్చినా, ఆ విశ్వాసం వల్ల కలిగే లాభం ఏమీ లేదు. ఎందుకంటే, ప్రళయం మరియు చావు కంటే ముందు తీసుకువచ్చిన విశ్వాసమే ప్రామాణికమైనది.

يَقُوْلُ يٰلَيْتَنِيْ قَدَّمْتُ لِحَيَاتِيْ ﴿٢٤﴾

24. య **కూ**లు యాలైతనీ **కొ**ద్దమ్‌తు లి **హ**యా**తీ**.

అప్పుడు అంటాడు, 'అయ్యో! నేను నా ఈ జీవితం కొరకు కొంత (విశ్వాసంతో కూడిన మంచి పనులు చేసి ఆ పుణ్యాలను) ముందుకు పంపి ఉంటే ఎంత బాగుండేది.'

فَيَوْمَئِذٍ لَّا يُعَذِّبُ عَذَابَهٗٓ اَحَدٌ ﴿٢٥﴾

25. ఫ యౌమఇ**జి**ల్లా యు**అజ్జి**బు **అజా**బహూ అ**హ**ద్,

ఇంక ఆ రోజు (ప్రళయ దినాన) అల్లాహ్ తప్ప మరెవరూ శిక్షించేవారు ఉండరు,

وَّلَا يُوْثِقُ وَثَاقَهٗٓ اَحَدٌ ﴿٢٦﴾

26. వలా యూ**సి**కు వ **సా**కొహూ అ**హ**ద్.

మరియు వారు బంధించినట్లు మరెవ్వరూ బంధించలేరు కూడా.

يٰٓاَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ﴿٢٧﴾

27. యా అయ్యతుహన్ నఫ్‌శుల్ ముత్‌మఇన్నహ్,

(పుణ్యాత్ములతో మాత్రం ఈ విధంగా చెప్పబడుతుంది) ఓ (అల్లాహ్ ఆదేశించిన ప్రకారం జీవితాలను గడిపి) తృప్తి పొందిన మనస్సులు కల వారా! (10)

(10) పైన రాసిన అనువాదం ఖుర్ఆన్ యొక్క పదాలు 'నఫశుల్ ముత్మయిన్నహ్'ది. అల్లాహ్ యొక్క ఆదేశాలను పాటిస్తూ పాటిస్తూ తృప్తి చెందిన మానవుల మనసులు అని అ-ర్థం. మరియు అంతే కాక ఆదేశాలను ఎట్టి పరిస్థితులలోనూ నిరాకరించని మనసులు అ-న్న మాట.

ارْجِعِي إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ﴿٢٨﴾

28. ఇర్జిఈ ఇలా రొబ్బికి రాజియతమ్ మర్జియ్యహ్.

నీవు మరియు నీ ప్రభువు, ఇరువురూ ఒకరిని ఒకరు అంగీకరించే స్థితిలో నీ ప్రభు-వు వద్దకు మరలి రా,

فَادْخُلِي فِي عِبَادِي ﴿٢٩﴾

29. ఫద్ఖులీ ఫీ ఇబాదీ,

మరియు కలిసిపో నా (పుణ్యాత్ములైన) దాసులలో,

وَادْخُلِي جَنَّتِي ﴿٣٠﴾

30. వద్ఖులీ జన్నతీ.

మరియు నా స్వర్గంలో ప్రవేశించు.

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి వైద్య జ్ఞానం

ఖర్జూరము తో వైద్యము

హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారి నివేదిక ప్రకారము ప్రవక్త ముహమ్మద్ స-ల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఇలా ఉపదేశించారు, "ఆడవారికి జచ్గీలో (అంటే బిడ్డ పుట్టిన తరువాతి సమయంలో) పండిన ఖర్జూరములు తినిపించండి. అవి దొరకక-పోతే ఎండు ఖర్జూరములనైనా తినిపించండి." (ముస్నదె అబీ యత్లా: 434)

వివరణ: బిడ్డ పుట్టిన తరువాత ఖర్జూరము తినడం వలన, ఆడవారి ఒంట్లో ఉండే చెడు నెత్తురు బయటకు వచ్చేస్తుంది మరియు ఒంట్లోని నీరసాన్ని కూడా తగ్గిస్తుంది.

మనందరి ఆఖరు ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి

జీవిత చరిత్ర

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్
నాజిమ్ ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

ప్రవక్తగారి సమక్షంలో నాయకులు

ఎప్పుడైతే ఖురైష్ నాయకులు, అబూతాలిబ్ గారి వద్దకు వెళ్ళినా లాభం లేదని భావించారో, లాభం లేదనుకుని ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారి దగ్గరకు వెళ్ళి రాజి చేసుకోవలని నిశ్చయించుకున్నారు. వీరందరూ మక్కా మసీదులో ఒక చోట కూర్చుని ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారిని పిలిపించారు. ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు మొదటి నుండి వీరి ఇస్లాం యొక్క మార్గదర్శకత్వం లభించాలని పరితపించేవారు. ఈ విషయం ఆలోచించి పిలుపందిన వెంటనే వారి దగ్గరకు వెళ్ళి వారితో పాటు కూర్చుండిపోయారు.

"ముహమ్మద్! మేము అందరి తరుపు నుండి వచ్చాము. నీ వల్ల సృష్టించబడిన పరిస్థితులు ఈ రోజు వరకు ఎవరూ కలిగించలేదు. నువ్వు మేము పూజించే విగ్రహాలను గురించి చెడ్డగా మట్లాడతావు. మా ముత్తాతలను దారి తప్పిన వారంటావు. మా పెద్దలను తెలివి లేని వారంటావు. నువ్వు మమ్మల్నందరినీ వేరు చేశావు. ఆఖరికి మేమందరమూ నిన్ను అడిగేదేమిటంటే నీ ప్రవచనల ద్వారా మరియు నీ ప్రచారం ద్వారా ఏమి సాదిద్దామని అనుకుంటున్నావు" అని అన్నారు.

ఒక సూచన-జవాబు

"నీ ప్రవచనాలు మరియు వాటి ప్రచారాన్ని ఆపు మరియు నువ్వు తీసుకువచ్చిన కొత్త మతాన్ని ఇక్కడితో ఆపు చేయి. నీ ప్రవచానాల ఉద్దేశ్యం డబ్బు సంపాదించటమైతే, నువ్వు ఊహించినదానికంటే ఎక్కువ డబ్బులు ఇస్తాము, నాయకుడవ్వాలని అనుకుంటే మిమ్మల్ని మా నాయకుడుగా ఎన్నుకుంటాము, నువ్వు రాజువవ్వాలని అనుకుంటే నిన్ను చక్రవర్తిని చేస్తాము, ఆఖరికి నీకు ఈ విషయాలను

చెప్పే 'జిన్' యొక్క ప్రభావము ఎక్కువైతే ఎంత ఖర్చు అయినా ఫరవాలేదు మేము నీవు బాగు అయ్యేలా చేస్తాము, ఇంతే కాకుండా ఏది కావలంటే అది ఇస్తాము", అని అన్నారు.

మక్కా నాయకులు చెప్పినవన్నీ చాలా ఓర్పుతో, ప్రసాంతంగా వినిన తరువాత ప్రవక్త **సల్లల్లాహుఅలైహివస్సల్లమ్** గారు వారితో ఇలా అన్నారు. "నాకు మీరు చెప్పిన వాటిలో ఒక్కటి కూడా అవసరం లేదు. నేను చెప్పేది ఒక్కటే. **నన్ను అల్లాహ్ మీ దగ్గరకి ప్రవక్త చేసి పంపించాడు. అల్లాహ్, నాకు ఆయన యొక్క పవిత్రమైన పుస్తకం (గ్రంధం) కూడా ఇచ్చారు. అల్లాహ్ నా చేత చెప్పించబడిన సూక్తులపై అమలు చేస్తే మీకు స్వర్గలోక శుభవార్తను వినిపించమని, వినని ఎడల కఠినమైన దండన (శిక్ష) కోసం వేచి వుండాలని చెప్పమన్నారు. నేను మీ వరకు అల్లాహ్ యొక్క సందేశాన్ని తీసుకువచ్చాను. మీరు పాటిస్తే మీకు అన్ని లోకాలలోనూ (ఈ లోకంలో మరియు పరలోకంలో) మంచే జరుగుతుంది. అల్లాహ్ యొక్క ఆజ్ఞలు పాటించకపోతే, అల్లాహ్ తరుపు నుండి మనిద్దరి మధ్య జరిగే నిర్ణయం కోసం ఎదురు చూస్తుంటాను".**

రెండో సూచన-జవాబు

ఎప్పుడైతేఖురైష్ నాయకులు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివస్సల్లమ్** గారిలో డబ్బు, సిరిసంపదల మీద యావ లేదని తెలిసిపోయిందో వారందరూ ఇంకొక సూచనతో వచ్చారు.

"నీకు తెలుసు కదా మనం అన్ని విషయాలలో వెనుకబడి ఉన్నాము. నీటి వసతి లేక, వెనుకబడిన బతుకు దెరువుతో జీవిస్తున్నాము. నువ్వు నిజమైన ప్రవక్తవైతే నువ్వు అల్లాహ్‌తో మక్కా నగరము చుట్టూ ఉన్న కొండలను వెనక్కి నెట్టమని చెప్పు. ఎందుకంటే ఆ కొండల వల్ల మన నగరం ఇరుకుగా మారిపోయింది. షామ్, ఇరాక్ నగరాల్లోలాగా మంచి నీటి కాలువలు ప్రవహించేట్లు చేయమని చెప్పు. ఇంకా మా తాతముత్తాతలను ముఖ్యంగా 'ఖుసై ఇబ్‌నె కలాబ్'ను బ్రతికించమని చెప్పు. ఆయన చాలా మంచి వారు మరియు మహాత్ముడు. వీరందరూ కనక మళ్ళీ బ్రతికి నీ గురించి చెబితే మేము నిన్ను,

నీవు తెచ్చిన ఇస్లాంను పాటిస్తాము" అని అన్నారు.

ఆ తెలివితక్కువ మాటలు విన్న తరువాత ప్రవక్త **సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, "నేను ఇటువంటి పనుల కోసం పంపించబడలేదు. నేను ఏ పని కోసం పంపించబడ్డానో ఆ పని మీ ముందు పెట్టాను. మీరు కనక దానిని అంగీకరించినట్లయితే మీకు ఈ లోకములో (భూలోకంలో) మరియు పరలోకములో మంచి జరుగుతుంది. అలా కానిచో అల్లాహ్ యొక్క ఆజ్ఞ కోసం వేచీ ఉండండి" అని అన్నారు.

మూడో సూచన-జవాబు

అదీ కాకపోతే కనీసం అల్లాహ్‌ను నీ కోసమైన కొన్ని విశేషాలను చెయ్యమని చెప్పు. "ఎల్లప్పుడూ నీతో పాటు ఒక దైవ దూతను ఉంచమని చెప్పు. అతను ఎల్లప్పుడూ నీతో పాటూ ఉండి నీవు చెప్పేవాటిని నిజమని చెబుతాడు మరియు నిన్ను మా నుండి కాపాడుతాడు. నీవు ఇంకొకరి మీద ఆధార పడకుండా ఉండేందుకు నీకు తోటలు, బంగళాలు ఇంకా నిధులు ఇవ్వమని చెప్పు. ఎందుకంటే నువ్వూ మాలాగా బాజారుకి వెళ్ళవలసి వస్తోంది, జీవనాధారం కోసం కష్టపడవలసి వస్తోంది. నువ్వు కనక అలా చేస్తే మేము నిన్ను, నీ మాటలని మన్నిస్తామేమో?అని ఎగతాళిగా అన్నారు ".

దీనికి సమాధానంగా ప్రవక్త**సల్లల్లాహుఅలైహివసల్లమ్** గారు, "నేను ఇటువంటి పనులు చేయను మరియు నేను ఈ పనుల కోసం పంపించ బడలేదు. మీ అందరిని అల్లాహ్‌నే ప్రార్థించమని, ఆయన వైపు మిమ్మల్ని నడిపించటానికి, ఒకే ఒక్కడైన అల్లాహ్ ను పూజించమని, విగ్రహాలను పూజించటం మాని అల్లాహ్‌ని పూజించమని చెప్పటానికి వచ్చాను. మీరు పాటిస్తే మరియు పాటించకపోతే ఏమి జరుగబోతుందో వివరించటానికి వచ్చాను. నేను చెప్పినట్టు పాటిస్తే ఈ లోకములో మరియు పరలోకములో మంచి జరుగుతుందిక అలా కాకపోతే అల్లాహ్ మన ఇద్దరి మధ్య తీర్పు చెప్పేవరకు ఓపి . అని అన్నారు "పడతాను.

నాలుగో సూచన.....

"అదీ కాకపోతే, అల్లాహ్‌ను మా నెత్తి మీద ఆకాశం పడవేయమని చెప్పు. నీవే

చెబుతావుగా అల్లాహ్ ఏమైనా చేయగలడని. ఎప్పటివరకైతే అలా జరగదో మేము ఇస్లామ్ ను నమ్మబోము మరియు పాటించబోము" అని ఖురైష్ నాయకులు అన్నారు.

"అది అల్లాహ్ చేతిలో ఉంది. అల్లాహ్ తలచుకుంటే ఏమైనా చేయగలడు. మీతో అలాగే చేయాలని నిశ్చయించుకుంటే అలాగే అవుతుంది లేకపోతే అవదు. అందులో నా జోక్యం ఏమీ ఉండదు. నేను చెప్పదలచుకున్నది చెప్పేసాను. వింటే మీకే మంచిది లేకపోతే మీకే నష్టం" అని ప్రవక్త **సల్లల్లాహుఅలైహివస్సల్లమ్** గారు ఖరాఖండిగా చెప్పారు.

ఎప్పుడైతే వారు ప్రవక్త**సల్లల్లాహుఅలైహివస్సల్లమ్** గారిని తమ దారికి తేలేక పోయారో మరియు ప్రవక్త **సల్లల్లాహుఅలైహివస్సల్లమ్** గారు ఆ అర్థం పర్థం లేని మాటలకు బదులుగా ఇస్లాం ప్రవచనాలు చెప్పసాగారో మరియు లాభనష్టాలను వివరించసాగారో అప్పుడు, "మేము ఎటువంటి పరిస్థితులలో నీ ప్రవచనాలు వినము. నీ దగ్గరకు దైవ దూతలు ఏమీ రారు అని మా నమ్మకం. ఇంకా నీకు 'యమామ' లో ఉండే 'అర్రహ్మాన్' అని పిలువబడే ఒకతను నీకు సహాయ సహకారాలు అందిస్తాడని, నీకు నేర్పిస్తాడని మా ప్రగాఢ నమ్మకము. మేము అతనిని కూడా నమ్మము. నిన్ను కుడా వదలము. మేమైనా నశించి పోవాలి లేక మీరైనాఅని విసిగిపోయి అన్నార " ఈ మాటలు విన్న ప్రవక్త **సల్లల్లాహుఅలైహివస్సల్లమ్** గారు అక్కడ నుండి వెళ్ళిపోయారు కానీ వారి యొక్క పంతం వల్ల చాలా బాధ కలిగింది. (*) ఈ క్రమంలో వారు, "మీరు ఒక సంవత్సరం మా దేవుడిని ప్రార్థించండి మరియు మేము ఒక సంవత్సరం మీ దేవుడిని ప్రార్థిస్తాము" అని సూచించారు. ప్రవక్త సల్లల్లాహుఅలైహివసల్లమ్ గారు ఆ సూచనని కూడా తిరస్కరించారు. అల్లాహ్ "సూరహ్ కాఫిరూన్" పంపించారు మరియు ముస్లిమ్ల తరుపు నుండి అటువంటి అలోచనల్ని రద్దు చేసారు.

ప్రవక్త ముహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉపదేశం

హ(జత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వసల్లమ్ గారు ఇలా సెలవిచ్చారు, హసద్ (కు –ళ్ళు కోవడం) నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోండి. ఎలాగైతే చెక్కలను నిప్పు కాల్చి బూడిద చేస్తుందో అలాగే, అది మన పుణ్యాలను అలాగే నాశనం చేస్తుంది.

కాదియానియత్

ఒక విషపు విత్తనం - 3

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

ఇస్లాం మరియు కాదియానియత్ యొక్క మౌలిక విభేదాలు

4. పరలోకపు సాకారం కొరకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అనుచరిస్తే సరిపోదా?

ముస్లింల విశ్వాసమేమిటంటే 'హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వసల్లమ్ గారిని అనుసరించి వారి బోధనలను ఆచరిస్తే పరలోకపు సాఫల్యం మరియు సాకారం లభిస్తుంది. కానీ, ఖాదియానీల ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అ–నుసరిస్తే చాలదట. వారి ప్రకారం, మిర్జా గులాం ఎహ్మద్ ఖాదియానీను ప్రవక్తగా వి–శ్వసించనంత వరకు అతడు కాఫిర్‌గానే ఉంటాడు (అంటే అవిశ్వాసిగానే ఉంటాడు) మ–రియు అంతేకాక అతడు నరకానికి మాత్రమే అర్హుడట. మిర్జా గులామ్ ఎహ్మద్ ఖాది–యానీని ప్రవక్తగా నమన్ని వానితో వివాహము చేసుకోకూడదట. అలాంటివాని అంత్య–క్రియలలో పాల్గొనకూడదట. ఇలాంటి విశ్వాసాలను వారి మాటల్లోనే...

"ఎవరైతే మాకు వ్యతిరేకంగా ఉంటారో, అతడు యూదుడు క్రైస్తవుడు ముష్రిక్ (అంటే బహు దైవారాధన చేసేవాడు) మరియు నరేకంలో ప్రవేశించేవాడు"

(తబ్లీగ్ ఎ రిసాలత్: 27)

"ఎవరైతే నా సందేశం పొందిన తరువాత కూడా నన్ను (ప్రవక్తగా) విశ్వసించరో అతడు ముస్లిం కాదు" (హకీకతుల్ వహీ పేజీ: 163)

"వాస్తవానికి మన శత్రువులు అడవి పందులు మరియు వారి స్త్రీలు కుక్కల కంటే మించిపోయినవారు." (దుర్రె మతీన్ పేజీ: 294)

"నిన్న ఎవరైతే మసీహ్ ఎ మౌఊద్ (అంటే ఇక్కడ మిర్జా గులామ్ ఎహ్మద్) యొక్క చేతుల మీదగా బైఅత్‌లో (అంటే ప్రమాణ స్వీకారంలో) పాల్గొనలేదో, వారు హజ్రత్

మసీహ్ గారి పేరు విన్నా వినకపోయినా వారు మాత్రం కాఫిర్లు. ఇస్లాం నుండి తొలిగి పోయారు" (ఆయినా ఎ సదకాత్ పేజీ: 34)

అంటే, ఈ ప్రపంచంలోని కోట్లాది మంది ముస్లిములు ఎవరైతే మిర్జా గులాం ఎహ్మద్ ఖాదియానీలాంటి నీచపు అబద్ధాలకోరిని ప్రవక్తగా విశ్వసించలేదో, ఖాదియానీ–ల ప్రకారం, వారందరూ కాఫిర్లు, ముష్రికులు మరియు నరకంలో ప్రవేశించేవారు. ఇ–ంకా హాస్యాస్పదమైన విషయం ఏమిటంటే, ఖాదియానీలు మాత్రమే ముస్లింలు మరి–యు స్వర్గానికి వెళ్ళేవారన్నమాట. (నఊజు బిల్లాహ్)

5. ఖుర్ఆన్‌లోని ప్రవచనాలలో ప్రామాణికమైనది ఏది?

ముస్లిముల విశ్వాసమేమిటంటే ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి పై అవతరించిన ఖుర్ఆన్ బోధనలు మాత్రమే విశ్వసనీయమైనవి.

దీనికి వ్యతిరేకంగా, మిర్జా గులామ్ ఎహ్మద్ ఖాదియానీ ఖుర్ఆన్ యొక్క వివరణ ఎలాగైతే చేసారో–అది ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి బోధనల–కు వ్యతిరేకంగా ఉన్నా సరే–మిర్జా బోధనలే నమ్మదగినది అని విశ్వసిస్తారు. ఈ విష–యం స్వయంగా మిర్జా ఏమి అంటున్నాడో మీరే చూడండి:

"ముహమ్మద్‌కు, మాకు చాలా తేడా ఉంది. ఎందుకంటే దేవుని సాయం ఎల్లప్పు–దూ నాకు తోడుగా ఉంటూనే ఉంది" (నుజూలుల్ మసీహ్ పేజి: 96)

"నా ఈ ప్రసంగానికి పునాది హదీసులు కాదు. దివ్యఖుర్ఆన్ మరియు నా పై అవతరించే వహీ(దివ్యవాణి). ఖుర్ఆన్‌కు అనుగుణంగా నా పై అవతరించిన దైవవాణికి అనుగుణంగా ఉన్న హదీసులు అప్పుడప్పుడు నేను ప్రస్తావిస్తాను. మిగిలిన హదీసులను చెత్తలో పారవేస్తాను." (తొహ్ఫా ఎ గ్వోయా పేజీ: 10)

పైన ప్రసావించిన అతడి మాటల బట్టి తెలిపేది ఏమనగా, ఖుర్ఆన్ విషయంలో మనకు మరియు ఖాదియానీలకు ఉన్న విభేదాలు చిన్నవి కావు. అవి కూడా మౌలిక వి–భేదాలే. అందుకే, ఈ విభేదాలే మనను మరియు ఖాదియానీలను వేరు చేస్తాయి. అ–లాగే వారు నమ్మే మతము ఇస్లాం కాదు, మరేదో మతము.

6. చివరి దైవ గ్రంథము ఏది?

ముస్లిములైన మనము 'ఖుర్ఆన్'ను చిట్ట చివరి దైవగ్రంధముగా విశ్వసిస్తాము. అలాగే ప్రళయం వరకు దైవవాణి అంటే వహీ కూడా రాదన్నది మన గట్టి విశ్వాసము. కానీ, ఖాదియానీల ప్రకారము, మిర్జా చేసే ప్రసంగాలు కూడా ఖుర్ఆన్‌తో సమానమే. వాళ్ళ ప్రకారం, ఖుర్ఆన్‌ను విశ్వసించడం ఎంత ముఖ్యమో అలాగే మిర్జా ప్రసంగాలను కూడా విశ్వసించడం అంతే ముఖ్యము.

మిర్జా తన మనసులోని మాటలను ఇష్టమొచ్చిన విధంగా బయటకు చెబుతూ ఉ–ంటే, వాటిని కూడా ఖుర్ఆన్‌లాగా చదవడం, ఖుర్ఆన్ పఠించడమే అని అంటారు. అలాగే వహీ కూడా మిర్జా మహిమలలో ఒకటని చెప్పుకుంటూ ఉంటారు. వారి ఈ చె–డు విశ్చాసాలను వారి మాటల్లోనే...

"మరియు నా పై వహీ ఎంతగా వచ్చిందంటే, దానంతటిని ఒక చోట రాస్తే 20 భాగాలకు తగ్గదు" (హకీకతుల్ వహీ పేజీ: 91)

"దివ్య ఖుర్ఆన్ పఠనం ద్వారా లభించే తృప్తి మరియు విశ్వాసం మరే ఇతర పు–స్తకాలను చదివినా లభించదు. అలాగే మసీహ్ (మిర్జా) పై అవతరించిన దైవవాణి (వహీ)ని చదవడం వల్ల కలిగే తృప్తి మరియు సంతోషం మరే ఇతర పుస్తకాలను చద–వడం వల్ల కలుగదు. హజ్రత్ మసీహ్ (మిర్జా గులాం ఎహ్మద్) తన పై వచ్చే వహీని తన తెగవారికి వినిపించడానికి నియమించబడ్డారు. ఎహ్మదీయిలకు(ఖాదియానీలకు) దై–వవాణి పై విశ్వసించడం మరియు దాని పై అమలు చేయడం ఫరజ్ (తప్పని సరి అ–యిన విధి)" (అన్ నబువ్వతు ఫిల్ ఇస్లామ్ పేజీ: 28)

నబీ సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి ఉపదేశం

హజ్రత్ యసీరా రజియల్లాహు అన్హా గారి నివేదిక ప్రకారం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు ఆడవారిని ఉద్దేశిస్తూ ఇలా సెలవిచ్చారు, "మీరు,మీ పై అల్లాహ్ యొక్క నమస్మరణాన్ని (సుబ్‌హానల్లాహ్) మరియు తెహ్‌లీల్ (లా ఇలాహ ఇల్లల్లాహ్) మరియు తక్‌దీస్ (సుబ్‌హానల్లాహిల్ మలికుల్ కుద్దూస్) ను తప్పకుండా చదివేలా చూ–సుకోండి. మరియు వీటిని మీ చేతి వేళ్ళతోనే లెక్కించేలా చూసుకోండి. ఎందుకంటే పర లోకంలో ఈ వేళ్ళను అడగడం జరుగుతుంది, అప్పుడు ఇవి సాక్ష్యమిస్తాయి. ఎటువంటి పరిస్థితులలోనూ ఏమరుపాటు చేయకు. అలా కాక ఏమరుపాటు చేసావో పరలోకం–లో పుణ్యాలు దక్కవు. (తిర్మిజీ: 3583)

ఇస్లామీ చరిత్ర-12

హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్

ఖుర్ఆన్‌లో సమూద్ జాతి గురించి 23 సార్లు ప్రస్తావించబడినది (అంటే 23 చోట్ల వీరి గురించి చెప్పబడింది. క్రిందటి నెల పత్రికలో చెప్పబడిన ఆద్ జాతి తరువాత , అరబ్‌లోని అత్యంత పురాతన మరియు పేరుగాంచిన జాతి సమూద్ జాతే. వీరి పుట్టు పూర్వోత్రాలను గమనిస్తే వీరి వంశం హజ్రత్ నూహ్ అలైహిస్సలామ్ గారి కొడుకైన సామ్ గారితో కలుస్తుంది. హిజాజ్ (అంటే మక్కా మదీనా) మరియు షామ్‌ల మధ్యలో ఉన్న ఖురా అని పిలవబడే కోనలలో ఉన్న మైదానాలలో వీరు నివసించేవారు. వీరు ని-వసించిన ప్రదేశాలు మరియు వాటి ఆవాసాలు ఇప్పటికీ ఉన్నాయి. వీరి రాజధాని మ-దీనా నగరానికి ఉత్తరం వైపు ఉన్న 'హిజ్ర్'లో ఉండేది. ఇప్పుడు ఆ ప్రదేశాలను 'మ-దాయినె సాలిహ్' అని పిలుస్తారు.

వీళ్ళు, హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలామ్ గారి కాలానికంటే ముందు కాలానికి చెందినవారు. వీరి కాలంలో, వీళ్ళే మంచి హోదా కలిగి ఉన్న, అభివృద్ధి చేందిన, శక్తి సామర్థ్యాలు కలిగి ఉన్న మరియు ధనవంతులైన జాతిగా ప్రఖ్యాతిగాంచి ఉన్నారు. కొం-డలను తొలచి పెద్ద పెద్ద భవంతులను నిర్మించడం మరియు పెద్ద మొత్తాలలో నజరా-నాలను ఇచ్చి రాతులను చెక్కి పెద్ద పెద్ద విగ్రహాలగా నిర్మింపచేయడం అంటే వీరు ఎంతో ఇష్టపడేవారు. అలా అలా, వీరి మనసులలో విగ్రహాలపై ఉన్న మక్కువ పెరుగు-తూ మొదట ఇష్టంగా, తరువాత ఆ ఇష్టం మర్యాదగా, తరువాత్తరువాత ఆ మర్యాద అ-రాధనగా, చివరకు ఆ ఆరాధన పూజలుగా ఎంతగా మారిపోయాయంటే-వీరు పరమే-శ్వరుడైన అల్లాహ్‌ను ఆరాధించడం విడిచి-ఈ విగ్రహాలను పూజించడంవల్లే తమకు ముక్తి లభిస్తుందని నమ్మసాగారు.

ఎప్పుడైతే అల్లాహ్‌ను విడిచి ఇతరులను వీరికి సమానంగా ఆరాధించడం హద్దులు మీరిపోయిందో, అప్పుడు వీరికి సరియైన దారిని చూపించడానికి మరియు మంచిని

ఉపదేశించడానికి, హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారిని ప్రవక్తగా వీరి ముందు పంప–డం జరిగింది.

హజ్రత్ హూద్ అలైహిస్సలామ్ గారు వచ్చి వెళ్ళిన 100 సంవత్సరాల తరువాత హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారు వచ్చారు. ఖుర్ఆన్‌లో హజ్రత్ సాలిహ్ అలైహిస్స–లామ్ గారి ప్రస్తావన ఎనిమది సార్లు చేయబడింది. అల్లాహ్ తాలా హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారిని సమూద్ జాతిని సరియైన దారి చూపించి, దాని పై తమ తమ జీవితాలను గడపాలని ఉపదేశించడానికి పంపించారు. ఇంతకు ముందు చెప్పుకున్నట్టు–గా సమూద్ జాతి వాళ్ళు తమ శక్తి సామర్ధ్యాల మీద, తమ సంపదల పైన, తమకు ఉన్న గౌరవ మర్యాదల పైన విపరీతంగా విర్రవీగేవారు.

హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారు సమూద్ జాతిని ఉద్దేశిస్తూ వారికి ఇలా హితభోద చేసారు, 'ఓ ప్రజలారా! మీరు ఒక్క సర్వేశ్వరుడైన అల్లాహ్ ఒక్కరినే ఆరాధించ–ండి, వారి తప్ప ఇంకెవరూ ఆరాధనకు అర్హులు కారు.'

ఇది విన్న ఆ జాతి వారు వారి ప్రవక్త హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారితో వాదోపవాదాలకి దిగారు మరియు 'మీరు నిజంగా అల్లాహ్ యొక్క ప్రవక్త అయితే కను–క ఈ బండరాయి నుండి గర్భిణీ ఒంటెను బయటకు తీయండి' అని అడిగారు. హజ్ర–త్ సాలిహ్ అలైహిస్సలామ్ గారు అల్లాహ్‌ను ప్రార్ధించారు. వారి ప్రార్ధను ఆలకించిన అల్లాహ్, ఒక పెద్ద బండరాతి నుండి గర్భిణీ ఒంటెను సృష్టించారు.

వారు కోరిన ప్రకారమే జరిగినప్పటికీ, ఆ దురదృష్టవంతులు హితభోదనలను స్వీ–కరించబోగా, అవిశ్వాసులుగానే ఉంటూ ఈ సృష్టిని ఆ సమస్త లోకాలకు అధిపతి అ–యిన అల్లాహ్‌నకు సమానంగా ఆరాధించసాగారు. వీరి ఆగడాలు ఇంతటితో చాలించక , చేయవద్దని వారించినను, అల్లాహ్ సృష్టించిన ఆ ఒంటెను కూడా చంవేశారు. అంతే కాక హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారిని కూడా హత్య చేయడానికి ప్రయత్నిం–చార ు.

వీళ్ళు చేసిన ఈ దారుణమైన దుర్మార్గానికి గానూ సమస్త లోకాలకు ప్రభువైన అ–ల్లాహ్, మూడు రోజుల తరువాత, భరించలేని ఒక పెద్ద అరుపును సృష్టించాడు మరి–యు దానితో పాటుగా భయంకరమైన భూకంపాన్ని సృష్టించాడు. ఈ శిక్ష సమస్త స–మూద్ జాతిని నాశనం చేసేసింది. ఆ తరువాత హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ గారు విశ్వాసులతో పాటు పాలస్తీన్ దేశానికి వలస వెళ్ళిపోయారు.

పెళ్ళి

ఇస్లామీ పరిభాషలో 2.3

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ
నాజిమ్ ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

క్రిందటి నెలలోని సంచికలో పేర్కొన్న నివేదికలు కొన్ని పుస్తకాలలో నుండి తీసు-కుని మీ ముందు ఉంచబడ్డాయి. ఆ పుస్తకాలు ప్రామాణిక పరంగా మరియు వాటి స్థాయి పరంగా వాటి మధ్య తేడాలు ఉన్నాయి. కొన్ని సహీహ్ స్థాయికి చెందినవి కాగా కొన్ని దానికంటే తక్కువ స్థాయి కలవి. స్థాయులు వేరైనప్పటికీ, ముహద్దిసుల పరంగా ఈ పుస్తకాలన్నియూ ఆమోదయోగ్యమైనవే. ఇవే కాక ఇంకా మరెన్నో నివేదికలు పుస్తకా-లలో భద్ర పరచి ఉన్నాయి, వేటిలోనైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు మ-రియు వారి అనుచరులు నికాహ్ యొక్క ప్రావీణ్యతను వివరించి ఉన్నారు మరియు పె-ళ్ళి చేసుకోకుండా బ్రహ్మచారిగా జీవితం గడపడాన్ని నచ్చకపోగా దాని వల్ల కలిగే న-ష్టాలు మరియు ఇబ్బందుల గురించి వివరించి ఉన్నారు.

నికాహ్ యొక్క ప్రాముఖ్యం గురించి చెప్పాలంటే ఈ క్రింది విషయం గురించి చెప్పుకుంటే సరిపోతుంది. పేరు గాంచిన ముహద్దిసులలో ఒకరైన హాఫిజ్ ఇబ్నె హజర్ రెహ్మతుల్లాహి అలైహి గారు ఈ విధంగా పేర్కొన్నారు, 'నేను నికాహ్ చేసుకోవడం వల్ల కలిగే పుణ్యాలు మరియు లాభాల గురించి వివరించే హదీసులను, అల్ ఇఫ్‌జాహు ఫీ ఫజాయిలిన్ నికాహ్ పేరుతో ఒక పుస్తకంలో ఒక చోట చేర్చాను. అలా పేర్కొన్న హదీ-సులు 100 కంటే ఎక్కువగానే ఉన్నాయి.'

పెళ్ళి చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు

పెళ్ళి యొక్క ప్రయోజనాల గురించి చర్చించుకోవాలనుకుంటే, ముందుగా మన మదిలో వెలిగేది ఒక్కటే, ఇహలోకంలో మానవ జాతి యొక్క మనుగడ మరియు

ప్రత్యుత్పత్తి దీని పైనే ఆధారపడి ఉంది. ఎందుకంటే ఈ విశ్వం మరియు ఈ ఇహలోకం కేవలం మానవులను పరీక్షించడానికే సృష్టించబడినవి.

మనందరి ప్రభువైన అల్లాహ్ తాలా తన ఖుర్ఆన్‌లో ఇలా సెలవిచ్చారు:

يَا أَيُّهَا النَّاسُ اتَّقُوا رَبَّكُمُ الَّذِي خَلَقَكُم
مِّن نَّفْسٍ وَاحِدَةٍ وَخَلَقَ مِنْهَا زَوْجَهَا وَبَثَّ
مِنْهُمَا رِجَالًا كَثِيرًا وَنِسَاءً

ఎవరైతే నిన్ను ఒక్క ఆత్మతో సృష్టించాడో, మరియు దానితో దాని జతను సృష్టించాడో మరియు ఈ ఇద్దరితో అనేక మగ మరియు ఆడవారిని వ్యాపింపచేసాడో.

ఆలా, హదీసులలో పెళ్ళిని, పవిత్రమైన చూపు మరియు పవిత్రను సంపాదించ–డానికి ఒక దారిగా మరియు మానవజాతి మనుగడకు మరియు ఆరోగ్యమైన సమాజా–నికి పునాదికి ఒక దారి అని అభివర్ణించడం జరిగింది.

హకీముల్ ఉమ్మత్ హజ్రత్ థాన్వీ అలైహిర్రహ్మా ఇలా చెప్పేవారు, 'పెళ్ళి, అ–ల్లాహ్ యొక్క కటాక్షాలలో ఒక పెద్ద కటాక్షము. మతానికి సంబంధించిన విషయాలు మరియు ఈ ఇహలోకపు పనులు దీని వల్ల సులభతరము అవుతాయి. దీనిలో చాలా లాభాలు మరియు అపారమైన కిటుకులు ఉన్నాయి. మనిషి తప్పుడు కార్యాల నుండి బ–యటపడతాడు మరియు మనసు ఒక పద్ధతిగా ఉంటుంది. మనసులోని కోరికలు త–ప్పుడు దారి పట్టవు మరియు అలాగే ఇటు అటు ఊగిలాడకుండా ఉంటుంది. అసలు వి–షయం ఏమిటంటే పెళ్ళి చేసుకోవడం వల్ల ఐహికవాంఛలు పూర్తికావడమే కాక పు–ణ్యాలు కూడా లభిస్తాయి. ఎందుకంటే భర్త, తన భార్య దగ్గర కూర్చుని ఆమె మనసును సంతోషపరచడానికి ప్రేమగా మాట్లాడితే ఆ సమయం నఫిల్ నామాజు చదవడం కంటే ఉత్తమమైన పని అని చెప్పబడింది. (బెహిష్తీ జేవర్: 4/3)

ఇబ్నె కుదామా హంబలీ రెహ్మతుల్లాహి అలైహి గారి ప్రకారము, 'ఇంతకు ముం–దు ఉన్న జాతుల గురించి మా వద్దకు ఒక విషయం తెలియవచ్చింది. ఒకానొక ప్రవక్త అలైహివస్సలమ్ గారి ముందు ఒక వ్యక్తి చేసే ప్రార్ధనలు మరియు ఇహలోకపు వాంఛ ల–ను వదిలి అల్లాహ్‌నే ఆరాధిస్తూ ఉండడాన్ని పొగుడుతూ చెప్పబడింది. అప్పుడు ఆ (

ప-వక్త అలైహిస్సలామ్ గారు ఇలా అన్నారు, 'అంతా బాగానే ఉంది కానీ అతడు తన ప్ర-వక్త యొక్క ఒక ఆచరణను వదిలి పెట్టి ఉన్నాడు.'

ఈ విషయం ఆ వ్యక్తి వద్దకు చేరగానే అతడు వెంటనే ప్రవక్త వద్దకు వచ్చి, 'నా వల్ల ఏ ఆచరణ వదిలి వేయబడినది' అని అడిగాడు. అప్పుడు ఆ ప్రవక్త, 'పెళ్ళి అనే ఆచరణ-ను నీవు వదిలి ఉన్నావు' అని చెప్పారు.

అప్పుడు అతడు, 'ఈ ఆరాధనలన్నిటి ముందు పెళ్ళి యొక్క ప్రాముఖ్యత ఏమిటి?' అని అడిగాడు.

'ప్రజలందరూ పెళ్ళి చేసుకోకుండా అన్ని రకాల ఆరాధనలు చేసినా, పెళ్ళి చేసుకుని ఆ పనులన్నీ చేయడం వల్ల కలిగే ఉన్నతమైన హోదా మరియు పుణ్యాలు కలగవు' అని ప్ర-వక్త గారు వివరించారు. (ఎత్‌లా ఉస్ సునన్: 11/126)

ఇంతే కాక పెళ్ళి చేసుకోవడం వల్ల వ్యభిచారం అనే పాపము నుండి రక్షించబ-డుతారు మరియు పెళ్ళి ద్వారా పిల్లలు పుట్టడం వల్ల కూడా తీర్పు దినాన ప్రవక్త సల్ల-ల్లాహు అలైహివసల్లమ్ గారు గర్వపడేందుకు ఒక కారణం అవుతుంది. మరియు భార్యా పిల్లలు ఉండడం వల్ల భర్త పై వారిని పరిరక్షించే మరియు వారిని పోషించే భాద్యత ఉండడం వల్ల, చాలా మటుకు పాపాలకు మరియు నేరాలకు దూరంగా ఉంటాడు మ రియు తీరిక లేకుండా ఆ భాద్యతలను చూసుకోవడం వల్ల ఇతర పనికిరాని పనుల ను-ండి కాపాడబడతాడు. మరియు పిల్లల పెంపకం మరియు వారిని పెంచి పోషించే క్ర-మంలో వచ్చే కష్టాలను ఓర్చుకుంటూ ఉండాలి. దీని వల్ల మన వ్యక్తిత్వం మెరుగుపడ-డమే కాక మనస్సు యొక్క ప్రక్షాళణ కూడా అవుతుంది.

ఇన్ని ప్రత్యేకతలు మరియు మంచి లక్షణాలను కలిగి ఉండడం వల్లే, ఫుకహా, పె-ళ్ళిని ఒక ఆరాధనగా పరిగణించారు.

అల్లాహ్ తాలా యొక్క ఉపదేశం

ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా ఇలా ప్రవచించారు, "మీ ప్రభువు ఇలా చెబుతున్నారు, నీ-వు నన్ను ప్రార్ధించండి(అడగండి), నేను మీ ప్రార్ధనలను వింటాను (కోరికలను తీరుస్తా-ను). నిశ్చయంగా ఎవరైతే నా ప్రార్ధనల పట్ల పొగరుగా ప్రవర్తిస్తారో, అతి త్వరలో వా-రు అవమానానికి పాలై నరకంలో ప్రవేశిస్తారు" (సూరతుల్ మోమిన్: 60)

దర్సె ఖుర్‌ఆన్

ముఫ్తీ తకీ ఉస్మానీ సాహబ్ దామత్‌బరకాతుహుమ్

సూరతుల్ ఫజర్

యె సూరహ్ మక్కీ హై. ఇస్ మెం తీస్ ఆయతేం హైం ఔర్ ఏక్ రుకూ హై.

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్.

షురూ అల్లాహ్ కె నామ్ సె జొ సబ్ పర్ మెహెర్‌బాన్ హై, బహుత్ మెహెర్‌బాన్ హై.

وَالْفَجْرِ

1. వల్ ఫజ్ర్, ఖసమ్ హై ఫజర్ కె వక్త్ కీ,

وَلَيَالٍ عَشْرٍ

2. వ లయాలిన్ **అ**ష్ర్, ఔర్ దస్ రాతోం కీ, (1)

(1) ఫజర్ కా వక్త్ దునియా కీ హర్ చీజ్ మెం ఏక్ నయా ఇంకిలాబ్ లేకర్ నమూ-దార్ హొతా హై. ఇస్లియె ఉస్ కీ ఖసమ్ ఖాయీ గయీ హై. బాజ్ ముఫస్సిరీన్ నెం ఇస్ ఆయత్ మెం ఖాస్ దస్ జుల్ హజ్జ కీ మురాద్ లియె ఔర్ దస్ రాతోం సె మురాద్ జుల్ హజ్జ కె మహీనె కీ పెహెలీ దస్ రాతేం హైం జిన్ కొ అల్లాహ్ తాలా నె ఖుసూసీ తకద్దుస్ అతా ఫర్మాయా హై ఔర్ ఉస్ మెం ఇబాదత్ కా బహుత్ స-వాబ్ హై.

وَالشَّفْعِ وَالْوَتْرِ

3. వష్ షఫఇ వల్ వత్ర్,

ఔర్ జుఫ్త్ కీ ఔర్ తాక్ కీ, (2)

(2) జుఫ్త్ సె మురాద్ దస్ జుల్ హిజ్జా కా దిన్ ఔర్ తాక్ సె మురాద్ అరఫె కా దిన్ హై జొ నౌ(9) జుల్ హజ్జా కొ ఆతా హై. ఇన్ అయ్యామ్ కీ ఖసమ్ ఖానె సె ఉన్ కీ ఎహెమ్మియ్యత్ ఔర్ ఫజీలత్ కీ తరఫ్ ఇషారా హై.

وَالَّيْلِ اِذَا يَسْرِ ۚ

4. వల్ లైలి ఇజా యస్‌ర్.

ఔర్ రాత్ కీ జబ్ వొ చెల్ ఖడీ హెూ (కె ఆఖిరత్ మెం జజా ఔర్ సజా జరూర్ హెూగీ), (3)

(3) యానీ జబ్ రాత్ రుఖ్‌సత్ హెూనె లగె, ఇన్ తమామ్ దినోం ఔర్ రాతోం కా హవాలా షాయద్ ఇస్లియె దియా గయా హై కె అరబ్ కె కాఫిర్ లోగ్ భీ ఇన్ కొ ముకద్దస్ సమఝ్తె థె. జాహిర్ హై కె యె తకద్దుస్ ఇన్ దినోం ఔర్ రాతోం మెం ఖుద్ సె నహీం ఆగయా బల్కె అల్లాహ్ తాలా నె పైదా ఫర్మాయా హై. ఇస్లియె యె సారె దిన్ రాత్ అల్లాహ్ తాలా కీ కుదరత్ ఔర్ హిక్‌మత్ పర్ దలాలత్ కర్తె హైం ఔర్ ఇసీ కుదరత్ ఔర్ హిక్మత్ కా ఏక్ ముజాహిరా యె జరూరీ హై కె అల్లాహ్ తాలా నేక్ ఔర్ బద్ కె సాథ్ ఏక్ జైసా సులూక్ న ఫర్మాయె బల్కె నేక్ లోగోం కొ ఇన్‌ఆమ్ దె ఔర్ బురె లోగోం కొ సజా. చునాంచె ఇస్ సూరత్ మెం ఇన్హీం దోనోం బాతోం కొ నిహాయత్ బలీగ్ అందాజ్ మెం బయాన్ ఫర్మాయా గయా హై.

هَلْ فِيْ ذٰلِكَ قَسَمٌ لِّذِيْ حِجْرٍ ۚ

5. హల్ ఫీ జాలిక కొసముల్లజీ హిజ్‌ర్

ఏక్ అకల్ వాలె (కో యకీన్ దిలానె) కె లియె యె కసమె కాఫీ హైం కె నహీం?

اَلَمْ تَرَ كَيْفَ فَعَلَ رَبُّكَ بِعَادٍ ۙ

6. అలమ్ తర కైఫ ఫఅల రొబ్బుక బి ఆద్,

క్యా తుమ్ నె దేఖా నహీం కె తుమ్హారె పర్వర్ దిగార్ నె ఆద్ కె సాథ్ క్యా సులూక్ కియా,

اِرَمَ ذَاتِ الْعِمَادِ ۙ

7. ఇ రొమ జాతిల్ ఇమాద్,

ఉస్ ఊంచె సుతూనోం వాలీ కౌమ్ ఇర్మ్ కె సాథ్, (4)

(4) 'ఇరమ్' కౌమె ఆద్ కె జద్దె ఆలా కా నామ్ హై. ఇస్లియె కౌమె ఆద్ కీ జిస్ షాఖ్ కా యహాం జికిర్ హై ఉస్ కొ ఆదె ఇరమ్ కహా జాతా హై ఔర్ ఉన్ కొ సు-

తూనోఁ వాలా కెహెనె కీ వజహ్ యె భీ హొ సక్తీ హై కె ఉన్ కె కద్ వ కామత్ బ-హుత్ జ్యాదా థా. ఇసీలియె ఆగె ఫర్మాయా గయా హై కె ఉన్ జైసె లోగ్ కహీఁ ఔ-ర్ పైదా నహీఁ కియె గయె ఔర్ బాజ్ హజరాత్ నె ఇస్ కీ వజహ్ యె బతాయీ హై కె ఉన్హోఁ నె అప్నీ తామీరాత్ మెఁ బడె బడె సుతూన్ బనాయె హువె థె. ఉన్ కె పాస్ హజ్రత్ హూద్ అలైహిస్సలామ్ కొ పైగంబర్ బనా కర్ భేజా గయా థా జి-న్ కా ముఫస్సల్ వాకియా సూరతుల్ ఆరాఫ్(7:25) ఔర్ సూరతుల్ హూద్ (11:50) మెఁ బయాన్ కియా గయా హై.

الَّتِي لَمْ يُخْلَقْ مِثْلُهَا فِي الْبِلَادِ ۝٨

8. అల్లతీ లమ్ యుఖ్లక్ మిస్లుహా ఫిల్ బిలాద్,

జిస్ కె బరాబర్ దునియా కె ముల్కోఁ మెఁ కోయీ ఔర్ కౌమ్ పైదా నహీఁ కీ గ-యీ?

وَثَمُودَ الَّذِينَ جَابُوا الصَّخْرَ بِالْوَادِ ۝٩

9. వ సమూదల్లజీన జాబుస్ సాఖ్ర బిల్ వాద్,

ఔర్ సమూద్ కీ ఉస్ కౌమ్ కె సాథ్ క్యా క్యా జిస్ నె వాదీ మెఁ పథర్ కీ చటానోఁ కొ తరాష్ రఖా థా? (5)

(5) కౌమె సమూద్ కె పాస్ హజ్రత్ సాలిహ్ అలైహిస్సలామ్ కొ పైగంబర్ బనా క-ర్ భేజా గయా థా. ఉన్కె తారుఫ్ కేలియె దేఖియె సూరతుల్ ఆరాఫ్ (7:73).

وَفِرْعَوْنَ ذِي الْأَوْتَادِ ۝١٠

10. వ ఫిర్ఔన జిల్ అవ్తాద్,

ఔర్ మేఖోఁ వాలె ఫిర్ఔన్ కె సాథ్ క్యా కియా? (6)

(6) ఫిర్ఔన్ కొ మేఖోఁ వాలా ఇస్లియె కహా గయా హై కె వొ లోగోఁ కొ సజా దేనే కలియె ఉన్కె హాథ్ పావ్ఁ మెఁ మేఖేఁ గాడ్ దియా కర్తా థా

الَّذِينَ طَغَوْا فِي الْبِلَادِ ۝١١

11. అల్లజీన తొగౌ ఫిల్ బిలాద్,

యె వొ లోగ్ థె, జిన్హోఁ నె దునియా కె ముల్కోఁ మెఁ సర్కషీ ఇఖ్తియార్ కర్లీ థీ.

فَأَكْثَرُوا فِيهَا الْفَسَادَ ﴿١٢﴾

12. ఫ అక్సరూ ఫీహల్ ఫసాద్,

ఔర్ ఉన్ మెం బహుత్ ఫసాద్ మచాయా థా

فَصَبَّ عَلَيْهِمْ رَبُّكَ سَوْطَ عَذَابٍ ﴿١٣﴾

13. ఫ సొబ్బ **అ**లైహిమ్ రొబ్బుక శౌతొ **అ**జాబ్.

చునాంచె, తుమ్హారె పర్వర్ దిగార్ నెం ఉన్ పర్ అజాబ్ కా కోడా బర్సా దియా.

إِنَّ رَبَّكَ لَبِالْمِرْصَادِ ﴿١٤﴾

14. ఇన్న రొబ్బక ల బిల్ మిర్సాద్.

యకీన్ రఖో! తుమ్హారా పర్వర్ దిగార్ సబ్ కొ నజర్ మెం రఖే హువె హైం.

فَأَمَّا الْإِنسَانُ إِذَا مَا ابْتَلَاهُ رَبُّهُ فَأَكْرَمَهُ
وَنَعَّمَهُ فَيَقُولُ رَبِّي أَكْرَمَنِ ﴿١٥﴾

15. ఫ అమ్మల్ ఇంసాను ఇ**జా** మబ్తలాహు రొబ్బుహూ ఫ అక్రమహూ వ న**త్ అ**మహ్, ఫ య**కూ**లు రొబ్బీ అక్రమన్.

లేకిన్ ఇంసాన్ కా హాల్ యె హై కె జబ్ ఉస్ కా పర్వర్ దిగార్ ఉసె ఆజ్మాతా హై ఔర్ ఇన్ఆమ్ వ ఇక్రామ్ సె నవాజ్తా హై తొ వొ కెహెతా హై కె మేరె పర్వర్ ది–గార్ నెం మేరీ ఇజ్జత్ కీ హై.

وَأَمَّا إِذَا مَا ابْتَلَاهُ فَقَدَرَ عَلَيْهِ رِزْقَهُ
فَيَقُولُ رَبِّي أَهَانَنِ ﴿١٦﴾

16. వ అమ్మా ఇ**జా** మబ్తలాహు ఫ**కొ**దరొ **అ**లైహి రిజ్**కొ**హూ, ఫ య**కూ**లు రొబ్బీ అహానన్.

ఔర్ దూసరీ తరఫ్ జబ్ ఉసె ఆజ్మాతా హై ఔర్ ఉస్కె రిజ్క్ మెం తంగీ కర్దేతా హై తొ కెహెతా హై కె మేరె పర్వర్ దిగార్ నె మేరీ తౌహీన్ కీ హై.

كَلَّا ۖ بَل لَّا تُكْرِمُونَ الْيَتِيمَ ﴿١٧﴾

17. కల్లా బల్లా తుక్రిమూనల్ యతీమ్,

హర్ గిజ్ ఐసా నహీం (7) – సిర్ఫ్ యహీ నహీం బల్కె తుమ్ యతీమ్ కీ ఇజ్జత్ న –హీం కర్తె.

(7) అల్లాహ్ తాలా నె రిజ్క్ కీ తక్సీమ్ అప్నీ హిక్మత్ కె ముతాబిక్ ఫర్మాయీ హై. లిహాజా రిజ్క్ మె తంగీ హొ తొ ఉసె అప్నా తౌహీన్ సమఝ్నా భీ గలత్ హై ఔర్ రిజ్క్ మెం జ్యాదతీ హొ తొ ఉసె లాజిమన్ అప్నె ఇజ్జత్ సె తాబీర్ క-ర్నా భీ గలత్ హై. క్యూంకె ఇస్ దునియా మెం అల్లాహ్ తాలా నె బహుత్ సె ఐసె లోగోం కొ మాల్ వ దౌలత్ సె నవాజా హై జొ నేక్ నహీం హై.

وَلَا تَحٰٓضُّوْنَ عَلٰى طَعَامِ الْمِسْكِيْنِ ﴿۱۸﴾

18. వలా **తహాజ్జూ**న **అ**లా తొ**ఆ**మిల్ మిశ్కీన్,

ఔర్ మిస్కీనోం కొ ఖానా ఖిలానె కీ ఏక్ దూసరె కొ తర్గీబ్ నహీం దేతే,

وَتَاْكُلُوْنَ التُّرَاثَ اَكْلًا لَّمًّا ﴿۱۹﴾

19. వ తత్ కులూనత్ తురాబ అక్లల్ లమ్మా,

ఔర్ మీరాస్ కా మాల్ సమేట్ సమేట్ కర్ ఖా జాతె హైం.

وَّتُحِبُّوْنَ الْمَالَ حُبًّا جَمًّا ﴿۲۰﴾

20. వ తు**హి**బ్బూనల్ మాల **హు**బ్బన్ం జమ్మా.

ఔర్ మాల్ సె బె హద్ ముహబ్బత్ కర్తె హొ,

كَلَّآ اِذَا دُكَّتِ الْاَرْضُ دَكًّا دَكًّا ﴿۲۱﴾

21. కల్లా ఇ**జా** దుక్కతిల్ **అర్జు** దక్కన్ం దక్కా,

హర్ గిజ్ ఐసా నహీం చాహియె, జబ్ జమీన్ కొ కూట్ కూట్ కర్ రేజా రేజా కర్ దియా జాయెగా

وَّجَآءَ رَبُّكَ وَالْمَلَكُ صَفًّا صَفًّا ﴿۲۲﴾

22. వజా అ రొబ్బుక వల్ మలకు సాఫ్ఫన్ం సాఫ్ఫా.

ఔర్ తుమ్హారె పర్వర్ దిగార్ ఔర్ కతారె బాందె హువె ఫరిష్తె (మైదానె హషర్ మెం) ఆయేంగె,

وَجِايْۤءَ يَوْمَئِذٍۭ بِجَهَنَّمَ ۙ يَوْمَئِذٍ يَّتَذَكَّرُ
الْاِنْسَانُ وَاَنّٰى لَهُ الذِّكْرٰى ﴿٢٣﴾

23. వజీఅ యౌమఇజిమ్ం బిజహన్నమ్, యౌమఇజియ్ం యత**జ**క్కరుల్
ఇంసాను వ అన్నా లహు**జ్ జి**క్రా.

ఔర్ ఉస్ దిన్ జహన్నమ్ కొ సామ్నె లాయా జాయెగా, తొ ఉస్ దిన్ ఇంసాన్ కొ
సమఝ్ ఆయేగీ ఔర్ ఉస్ వక్త్ సమఝ్ ఆనే కా మౌకా కహాం హెూగా? (8)

(8) యానీ ఉస్ వక్త్ అగర్ కోయీ షక్స్ ఈమాన్ లానా భీ చాహె తొ ఈమాన్ ఉ-స్ కేలియె ఫాయిదా మంద్ నహీం హెూగా. ఈమాన్ తొ వహీ మోతబర్ హై జొ కయామత్ ఔర్ మౌత్ కె ఆనె సె పెహెలె పెహెలె హెూ

يَقُوْلُ يٰلَيْتَنِىْ قَدَّمْتُ لِحَيَاتِىْ ﴿٢٤﴾

24. య **కూ**లు యాలైతనీ **కొ**ద్దమ్తు లి **హ**యాతీ.

వొ కహెగా కె కాష్ మైనె అప్నీ ఇస్ జిందగీ కేలియె కుఛ్ ఆగె భేజ్‌దియా హెూతా,

فَيَوْمَئِذٍ لَّا يُعَذِّبُ عَذَابَهٗۤ اَحَدٌ ﴿٢٥﴾

25. ఫ యౌమఇజిల్లా యు**అజ్జి**బు **అజా**బహూ అ**హ**ద్,

ఫిర్ ఉస్ దిన్ అల్లాహ్ కె బరాబరాబర్ కోయీ అజాబ్ దేనె వాలా నహీం హెూగా,

وَّلَا يُوْثِقُ وَثَاقَهٗۤ اَحَدٌ ﴿٢٦﴾

26. వలా యూ**సికు** వ **సాకొ**హూ అ**హ**ద్.

ఔర్ న ఉస్ కె జకడ్‌నె కీ తరహ్ కోయీ జకడ్‌నె వాలా హెూగా.

يٰۤاَيَّتُهَا النَّفْسُ الْمُطْمَئِنَّةُ ﴿٢٧﴾

27. యా అయ్యతుహన్ నఫ్‌శుల్ ముత్‌మఇన్నహ్,

(అల్బత్తా నేక్ లోగోం సె కహా జాయేగా కె) యె వొ జాన్ జొ (అల్లాహ్ కీ ఇతాఅత్ మెం) చైన్ పా చుకీ హై, (9)

(9) యె ఖుర్‌ఆనె కరీమ్ కె అసల్ లఫ్జ్, నఫ్‌సె ముతమయిన్నహ్ కా తర్జుమా హై. ఇస్ సె మురాద్ ఇంసాన్ కా వొ దిల్ హై జొ అల్లాహ్ తాలా కీ ఇతాఅత్ కర్తె

కర్తె బిల్‌కుల్ సుకూన్ పా గయా హై ఔర్ నా ఫర్మానీ సె మెహ్‌ఫూజ్ హొ గయా హై.

ارْجِعِي إِلَىٰ رَبِّكِ رَاضِيَةً مَّرْضِيَّةً ﴿٢٨﴾

28. ఇర్‌జిఈ ఇలా రొబ్బికి రాజియతమ్ం మర్‌జియ్యహ్.

అప్నె పర్వర్ దిగార్ కీ తరఫ్ ఇస్ తరహ్ లౌట్ కర్ ఆజా కె తు ఉస్ సె రాజీ హొ ఔర్ వొ తుఝ్ సె రాజీ

فَادْخُلِي فِي عِبَادِي ﴿٢٩﴾

29. ఫద్‌ఖులీ ఫీ ఇబాదీ,

ఔర్ షామిల్ హొజా మేరె (నేక్) బందోం మెం

وَادْخُلِي جَنَّتِي ﴿٣٠﴾

30. వద్‌ఖులీ జన్నతీ.

ఔర్ దాఖిల్ హొజా మేరీ జన్నత్ మెం.

ఆఖిరత్ కె బారె మెం

కయామత్ కె దిన్ లోగోం కీ హాలత్

ఖుర్‌ఆన్ మెం అల్లాహ్ తాలా ఫర్మాతా హై, 'జిస్ దిన్ తమామ్ జాన్వర్ ఔర్ ఫరిష్తె సఫ్ బాంద్ కర్ ఖడే హొంగె, ఉస్ రోజ్ కోయీ బాత్ నహీం కర్ సకేగా అల్బత్తా జిస్ కొ ఖుదా ఎ రెహ్మాన్ (యానీ అల్లాహ్ తాలా బాత్ కర్నె కీ) ఇజాజత్ దే దె (వొ బాత్ కర్ సకేగా) ఔర్ వొ బాత్ భీ ఠీక్ ఠీక్ హీ కహెగా (జొ భీ కహేగా వొ సచ్ హీ కెహ్ సకేగా). ఉస్ దిన్ కా ఆనా యకీనీ హై (కయామత్ కె బాద్ కా ఫైసలా దిన్ జరూర్ హొగా). జొ షక్స్ చాహె అప్నె రబ్ కె పాస్ ఠికానా బనా-లే (ఇస్ దునియా మెం నేక్ ఔర్ అచ్ఛె కామ్ కర్కె అల్లాహ్ కీ ఖుష్‌నూదీ హాసిల్ కరెం)" (సూరతున్ నబా: 38 తా 39)

హమారె ఆఖరీ నబి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్

కా ముఖ్తసర్ ఔర్ ఆసాన్ తజ్కిరా

జికిర్ ఎ హబీబ్

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ సాహబ్
నాజిమ్ ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

Contd... సభీ జాన్తె థె మగర్...

మసలన్ మదీనె కె ఏక్ కబీలా బనీ అబ్దుల్ అష్హన్ మెం ఏక్ యహూదీ రెహెతా థా. వొ ఏక్ దిన్ అప్నె ఘర్ సె బాహర్ నికలా ఔర్ ఏక్ జగహ్ బైఠ్ కర్ లోగోం కె సామ్నె కయామత్, మౌత్ కె బాత్ ఫిర్ పైదా హెూనా, హిసాబ్ వ కితా–బ్, మీజానె అద్ల్ ఔర్ జన్నత్ దోజఖ్ వగైరా కా తఫ్సీల్ సె జికర్ కియా.

సామయీన్ ముష్రిక్ థె. ఉన్హొం ఇన్ బాతోం పర్ యకీన్ నహీం థా. ఉన్ లో–గోం నె పూఛా కె క్యా తుమ్ సమఝ్తె హెూ కె యె సబ్ హెూనె వాలా హై? క్యా లోగ్ మర్నె కె బాద్ దుబారా ఉఠాయె జాయేంగె?

ఉస్ నె కహా బేషక్ జాన్తా హూం. ఫిర్ ఉన్ లోగోం నె పూఛా ఇస్ కీ దలీల్ క్యా హై? ఉస్ నె కహా వొ హస్తీ జొ ఇస్ ఇలాకె మెం జాహిర్ హెూనె వా–లీ హై. ఉన్ లోగోం నె పూఛా వొ కబ్ జాహిర్ హెూంగె? తొ ఉస్ నె మజ్లిస్ మెం మౌజూద్ ఏక్ బచ్చె కీ తరఫ్ ఇషారా కర్కె కహా అగర్ యె బచ్చా అప్నీ ఉమర్ పూ–రీ కర్లె తొ యె ఉన్కా అప్నీ జిందగీ మెం దేఖ్ సక్తా హై. వొ బచ్చా హజ్రత్ సల్మా బిన్ సలామా రజియల్లాహు అన్హు థె. వొ ఫర్మాతె హైం కె జిస్ వక్త్ నబీ ఎ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ బేసత్ హువీ ఉస్ వక్త్ యె యహూదీ ఆలిమ్ జిం–దా థా. హమ్ లోగ్ తొ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ పర్ ఈమాన్ లే ఆయె. మగర్ వొ ఈమాన్ న లాయా. హమ్ నె ఉస్ కొ యాద్ దిహానీ భీ కరాయీ కె

తుమ్హీం నె తొ ఉన్ కె బారె మెం పేషిన్ గోయీ కీ థీ. తొ ఉస్ నె ఏతెరాఫ్ తొ కియా మగర్ బాత్ కొ టాల్ దియా.

ఇసీ తరహ్ మదీనా మునవ్వరా కా ఏక్ కబీలా బనూ ఖురైజా మె ఏక్ య–హూదీ ఆలిమ్ ముల్కె షామ్ కె ఇలాకె సె ఆ కర్ రెహెనె లగె థె. బహుత్ హీ నే–క్ ఔర్ సాలిహ్ థె. లోగ్ ఉన్ సె అప్నె లియె దుఆయెం కరాతె థె. ఔర్ వొ మక్–బూల్ హొతీ థీ. ముతాద్దిద్ మర్తబా ఉన్ కీ దుఆ సె మదీనె మెం బారిషె హువీ. జబ్ ఉన్ కీ మౌత్ కా వక్త్ కరీబ్ హువా తొ ఉన్హోం నె యహూదియో సె కహా ఆ–ప్ లోగోం కొ మాలూమ్ హై కె మెం సర్సబ్జ్ వ షాదాబ్ ముల్క్ కొ ఛోడ్ కర్ ఇ–స్ భూక్ వ ప్యాస్ కె ముల్క్ మెం క్యూం ఆయా? ఉన్ లోగోం నె కహా ఆప్ హీ కొ బెహెతర్ మాలూమ్ హై. ఉన్హోం నె కహా మై దర్ అసల్ యహాం ఉస్ నబీ కె ఇంతెజార్ మెం ఆయా థా జిస్ కె జుహూర్ కా జమానా కరీబ్ ఆ గయా హై. యె షెహర్ ఉన్ కీ హిజరత్ కీ జగహ్ హై. మై చాహ్తా థా కె వొ మేరీ జిందగీ మెం జాహిర్ హొ జాయె తాకె మై ఉనకీ ఇత్తెబా కర్లూం. క్యూంకె అబ్ ఉన్ కా జుహూ–ర్ బస్ సర్ పర్ హీ ఆగయా హై దేఖో, జబ్ వొ యహాం ఆజాయె తొ తుమ్ ఉ–న్ సె కభీ ముకాబిలా న కర్నా. క్యూంకె తుమ్ మెం ఉన్ సె ముకాబిలె కీ తాకత్ హీ నహీం.

చునాంచె జబ్ నబీ యె కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నె బనూ ఖురై–జా కె ముకాబిలె కా హుకుమ్ ఫర్మాయా తొ ఉన్ కె కుఛ్ నౌ జవానోం నె యహూ–దియోం కొ ఉస్ అల్లాహ్ వాలె కీ వసియ్యత్ యాద్ దిలాయీ మగర్ యహూద్ నహీం మానె. అల్బత్తా యె నౌజవాన్ ముసల్మాన్ హొ గయె.

ఏక్ గునాహ్ – ఇమామ్ సె పెహెలె సర్ ఉఠానా

అబూ హురైరతు రజియల్లాహు తాలా అన్హు సె మర్వీ హై కె రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నె ఫర్మాయా, 'క్యా వొ షక్స్ జొ ఇమామ్ సె పె–హెలె సర్ ఉఠాతా హై, ఇస్ బాత్ సె నహీం డర్తా, కె అల్లాహ్ తాలా ఉస్ కె సర్ కొ గధె కా సర్ బనాదేగా/ఉస్ కీ షకల్ గధె జైసీ బనాదేగా." (బుఖారీ:6150)

షాదీ

ఇస్లామీ తసవ్వుర్ ఔర్ హమారా తర్జే అమల్-2.1

ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

నాజిమ్ ఇదారా అష్రఫుల్ ఉలూమ్ హైదరాబాదు

إِلَّا عَلَىٰ أَزْوَاجِهِمْ أَوْ مَا مَلَكَتْ أَيْمَانُهُمْ فَإِنَّهُمْ
غَيْرُ مَلُومِينَ ۝٦

ఇల్లా అలా అజ్‌వాజిహిమ్ ఔ మా మలకత్ ఐమానిహిమ్ ఫ ఇన్నహుమ్ గైరు మలూమీన్.

(మగర్ హాఁ! జో అప్నీ బీవియోఁ ఔర్ (షరయీ) బాందియోఁ సె లుత్ఫ్ అందోజ్ హోఁ తో ఉన్ పర్ కోయి మలామత్ నహీఁ హై.

ఖుర్ఆనె కరీమ్ మెఁ నికాహ్ కా హుకుమ్ ఔర్ ఉస్ కీ తర్‌గీబ్

పిఛ్‌లె మజ్‌మూన్ మెఁ హయా వ ఇఫ్ఫత్ కె పాక్‌దామనీ కె ఫజాయిల్ బయాన్ కియె గయె థె. అబ్ ఉన్ కొ హాసిల్ కర్నె కె తరీక యానీ నికాహ్ కె ఫజాయిల్ ఔర్ ఫవాయిద్ కా కితాబ్ వ సున్నత్ కీ రోషిణీ మెఁ బతాయా జా రహా హై.

హక్ తాలా కా ఇర్షాద్ హై:

وَأَنكِحُوا الْأَيَامَىٰ مِنكُمْ وَالصَّالِحِينَ مِنْ عِبَادِكُمْ
وَإِمَائِكُمْ إِن يَكُونُوا فُقَرَاءَ يُغْنِهِمُ اللَّهُ مِن فَضْلِهِ وَاللَّهُ وَاسِعٌ عَلِيمٌ ۝٣٢

వ అన్ కిహుల్ అయామా మిన్‌కుమ్ వస్ సాలిహీన మిన్ ఇబాదికుమ్ వ ఇమాఇకుమ్ ఇన్ యకూను ఫుకరా యుగ్‌నిహుముల్లాహు మిన్ ఫజ్‌లిహీ, వల్లాహు వాసిఉన్ అలీమ్.

(తుమ్ మెఁ జొ బె నికాహ్ హెుఁ, ఇన్ కా నికాహ్ కర్‌దొ ఔర్ సాలిహ్ గులామోఁ ఔర్ బాందియోఁ కా నికాహ్ భీ కర్‌దియా కరొ. అగర్ వొ ముహ్‌తాజ్ హెుఁగె తొ అల్లాహ్

తాలా అప్నె ఫజ్ల్ సె ఉన్హెం గనీ కర్ దేగా ఔర్ అల్లాహ్ బడీ ఉసఅత్‌వాలా ఔర్ ఇల్మ్ వాలా హై.)

ఇమామ్ ఇబ్నె కసీర్ రెహ్మతుల్లాహి అలైహ్ ఫర్మాతె హైం ఇస్ ఆయతె షరీఫా మెం నికాహ్ కా హుకుమ్ దియా గయా హై. ఓలమా కీ ఏక్ జమాఅత్ నె ఇస్ కీ జా–హిర్ కె వజహ్ సె ఇస్ కి కాయిల్ హై కె జొ షక్స్ నికాహ్ కర్నె పర్ కాదిర్ హై ఉస్ పర్ నికాహ్ కా కర్నా వాజిబ్ హై.

హజ్రత్ అబూ బకర్ సిద్దీఖ్ రజియల్లాహు అన్హు నె ఇస్ ఆయత్ కా హవాలా దే–తే హువే ఇర్షాద్ ఫర్మాయా కె అల్లాహ్ తాలా నె నికాహ్ కా జొ హుకుమ్ దియా హై ఉస్ కీ తామీల్ తుమ్ కరో, అల్లాహ్ తాలా ఖుష్ హాలీ కె అప్నె వాదె కీ తక్మీల్ ఖుద్ ఫర్మాయెగా.

హజ్రత్ అబూ హురైరా రజియల్లాహు తాలా అన్హు నబీ ఎ కరీమ్ సల్లల్లాహు అ–లైహి వసల్లమ్ కా యె ఇర్షాద్ నకల్ కర్తె హైం కె తీన్ ఆద్మియోం కీ నుస్రత్ అల్లాహ్ తాలా కా హక్ హై, ఉన్ మెం ఏక్ వొ షక్స్ భీ హై జిస్ నె సిర్ఫ్ పాక్‌దామనీ కె నియ్య–త్ సె నికాహ్ కియా హొ.

అల్లామా ఆలూసీ రెహ్మతుల్లాహి అలైహ్ ఇసీ ఆయత్ కె తెహెత్ ఫర్మాతె హైం ఇస్ సె పెహెలె కీ ఆయాత్ మెం అల్లాహ్ తాలా నె బద్‌కారీ ఔర్ ఉస్ మెం ము–బ్తలా కర్నె వాలీ హరకాత్ పర్ డరాతె హువె రోక్ లగా దియె థ. ఇసీ మునాసిబత్ సె అబ్ నికాహ్ కా హుకుమ్ దే రహే హైం.

నికాహ్ బద్‌కారీ సె మెహ్‌ఫూజ్ రఖ్నె క సబబ్ హొనె కె సాథ్ సాథ్ ముస్తకిల్ ఫాయిదే బీ రఖ్తా హై.

దూస్రీ జగహ్ అప్నె రసూలోం కీ తారీఫ్ కర్తె హువె ఇర్షాద్ ఫర్మాయా,

وَلَقَدْ أَرْسَلْنَا رُسُلًا مِّن قَبْلِكَ وَجَعَلْنَا لَهُمْ
أَزْوَاجًا وَذُرِّيَّةً

వలకద్ అర్‌సల్‌నా రుసులమ్ మిన్ కబ్‌లిక వ జఅల్‌నా లహుమ్ అజ్‌వాజమ్ వ జుర్రియ్యహ్

(యకీనన్ హమ్ నె ఆప్ సె పెహెలె బహుత్ సె పైగంబర్ భేజె ఔర్ ఉన్ కేలియె బీవి–యాఁ భీ బనాయె ఔర్ బచ్చె భీ పదా కియె)

ఇమామ్ కుర్‌తుబీ రెహ్మతుల్లాహి అలైహ్ ఫర్మాతె హైఁ యహూదె మదీనా నె హుజూరె అక్‌రమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కె నికాహ్ కర్లెనె పర్ ఏతెరాజ్ కర్తె హువె కహా, ‘అగర్ యె నబీ హోతె తొ ఉన్హేఁ బాల్ బచ్చోఁ కా షౌఖ్ క్యూఁ హోతా? యె తొ బస్ ఔరతోఁ ఔర్ షాదియోఁ కె దిల్‌దాదా హైఁ.’ ఇస్ కె జవాబ్ మెఁ అల్లాహ్ తా–లా నె యె ఆయత్ నాజిల్ ఫర్మాయీ ఔర్ హజ్రత్ దావూద్ వ హజ్రత్ సులైమాన్ అ–లైహిమస్సలామ్ జిన్హేఁ ఖుద్ యహూద్ భీ నబీ మాన్తె ఔర్ బహుత్ ఎహెతెరామ్ కర్తె హైఁ, ఉన్ లోగోఁ కీ తరఫ్ ఇషారా కర్తె హువె ఫర్మాయా ‘యె లోగ్ భీ బషర్ థె. బష–రీ తకాజె రఖ్తె థ ఔర్ హలాల్ షెహవత్ కొ పూరా కర్తె థె. ఇస్ లియె హజ్రత్ ముహ–మ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కొ ఇన్ వుజూహ్ సె తానా దేనా కోయీ మానా నహీఁ రఖ్తా. యె ఆయత్ నికాహ్ కీ తర్గీబ్ దేతీ హై. ఔర్ బె నికాహీ జిందగీ సె మనా కర్తీ హై. క్యూఁ కె నికాహ్ పైగంబరోఁ కీ సున్నత్ హై. అప్నె నేక్ వ ఫర్మాబర్ దార్ బం–దోఁ కీ సిఫతేఁ తజ్కిరా కర్తె హువె ఇర్షాద్ ఫర్మాయా,

وَالَّذِينَ يَقُولُونَ رَبَّنَا هَبْ لَنَا مِنْ أَزْوَاجِنَا
وَذُرِّيَّاتِنَا قُرَّةَ أَعْيُنٍ وَاجْعَلْنَا لِلْمُتَّقِينَ إِمَامًا ﴿٧٤﴾

వల్లజీన యకూలూన రొబ్బనా హబ్‌లనా మిన్ అజ్‌వాజినా వ జుర్రియ్యాతినా కుర్రత అత్‌యునివ్ఁ వజఅల్‌నా లిల్ ముత్తకీన ఇమామా.

(ఔర్ వొ లోగ్ జొ దుఆ కర్తె హైఁ కె ఐ హమారె పర్వర్‌దిగార్! హమ్ కొ హమారీ బీవియోఁ ఔర్ ఔలాద్ కీ తరఫ్ సె ఆఖోఁ కీ ఠంఢఖ్ అతా ఫర్మా ఔర్ హమె పర్హెజ్‌గారోఁ కా పేష్వా బనా)

యానీ ఆల్ వ ఔలాద్ కొ ముతీ వ ఫర్మాబర్‌దార్ బనా. జబ్ ఘర్ వాలె అల్లా–హ్ తాలా కె ఫర్మాబర్‌దార్ వ ఇతాఅత్ గుజార్ హోఁగె తొ యకీనన్ ఆఖోఁ కీ ఠంఢఖ్ ఔర్ దిల్ కా సురూర్ వ సుకూన్ సాబిత్ హోఁగె.ఔర్ వొ షక్స్ ఉన్ కా సర్‌దార్ హొ–నె కీ ఏతెబార్ సె పర్‌హేజ్‌గారోఁ ఔర్ నేకొ కారోఁ కా ఇమామ్ భీ హో జాయెగా.

అల్లాహ్ తాలా నె ఖుర్ఆనె మజీద్ మెం సిర్ఫ్ ఉన్ పైగంబరోం కా జికర్ ఫర్మా–యా హై జొ ఎహెలొ అయాల్ వాలె థె సివాయె దొ పైగంబరోం కె. ఉన్ మెం సె ఏక్ హజ్రత్ యహ్యా అలైహిస్సలామ్ హై జిన్హోం నె నికాహ్ తొ ఫర్మాయా థా మగర్ ము–బాషిరత్ నహీం కీ థీ. ఉస్ కీ వజహ్ యె హై కె ఉన్ కీ షరియత్ మెం ఐసా కర్నా స–హీహ్ థా. నీజ్ ఉన్ పర్ గిరియా వ బుకా ఔర్ తవజ్జుహ్ ఇలల్లాహ్ కా గల్బా రహా కర్తా థా. దూస్రె హజ్రత్ ఈసా అలైహిస్సలామ్ హై జిన్హోం నె నికాహ్ నహీం ఫర్మాయా మగర్ హదీసోం సె యె బాత్ సాబిత్ హై కె వొ జిస్ వక్త్ కయామత్ కె కరీబ్ దుబారా తష్రీఫ్ లాయేంగె తొ న సిర్ఫ్ నికాహ్ కరేంగె బల్కె ఉన్ కీ ఔలాద్ భీ హొగీ (వల్లాహు ఆలమ్).

హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా రెహ్మతుల్లాహి అలైహ్

హజ్రత్ నిజాముద్దీన్ ఔలియా రెహ్మతుల్లాహి అలైహ్ చిష్తియా సిల్సిలె కె మష్హూర్ బుజ్రుగ్ గుజ్రె హైం. ఆప్ కా ఆబాయీ వతన్ బుఖారా హై మగర్ పైదాయిష్ బదా–యూం మెం 636 హిజ్రీ (1213 ఈస్వీ) మెం హువీ. పాంచ్ సాల్ కీ ఉమర్ మెం వాలిద్ కా ఇంతెకాల్ హొగయా. వాలిదా నె ఆప్ కీ పర్వరిష్ ఔర్ తర్బియత్ ఫర్మాయీ. ఉలూ–మె జాహిరీ మెం కమాల్ హాసిల్ కర్నె కె బాద్ ఉలూమె బాతినీ కేలియె హజ్రత్ ఫరీద్ గన్జ్ కీ ఖిద్మత్ మెం హాజిర్ హువె ఔర్ బయత్ వ ఖిలాఫత్ సె సర్ఫరాజ్ హువె. ఫిర్ దావతె దీన్ కొ జిందగీ కా మక్సద్ బనాలియా. ఎహెదె అలయీ కె ఆఖిరీ చంద్ సాలోం మెం షరాబ్ వ కబాబ్, ఫిస్క్ వ ఫుజూర్, కమార్ బాజీ ఔర్ దీగర్ బె షుమార్ బురాయియాం బిల్కుల్ ఆమ్ థీం. లేకిన్ ఆప్ కీ మెహెనత్ కె జరియె హిందుస్తాన్ కె అక్సర్ ముసల్మాన్ ఇబాదత్, తసవ్వుఫ్ ఔర్ జుహ్ద్ కీ తరఫ్ మాయిల్ హొగయె థె. ఆప్ కీ ఖాన్ఖాహ్ మెం ఇస్ కదర్ లోగ్ ఆతె థె కె బాద్షా కె దర్బార్ మెం భీ ఇత్నీ బీ–డ్ న హొతీ థీ. బాద్షాహొం సె మేల్ జోడ్ కొ పసంద్ నహీం ఫర్మాతె థె. హత్తాకె ఏక్ మర్తబా సుల్తాన్ అలావుద్దీన్ ఖిల్జీ నె ములాకాత్ కేలియె బహుత్ ఇస్రార్ కియా, తొ ఫర్మాయా కె ఫకీర్ కె యహాం దొ దర్వాజె హైం. అగర్ బాద్షా ఏక్ దర్వాజా సె ఆ–యె గా, తొ ఫకీర్ దూస్రే దర్వాజె సె నికల్ జాయెగా. ఇంతెకాల్ సె చాలీస్ దిన్ పె–హెలె ఖానా పీనా బిల్కుల్ ఛోడ్ దియా థా. హర్ వక్త్ రోతె రెహెతె థె. ఆంసూ థమ్తె నహీం థె. 725 హిజిరీ (1302 ఈస్వీ) మెం ఆప్ కా ఇంతెకాల్ హువా.

ఔలాద్ కీ తర్బియత్

ఇస్లామీ హిదాయాత్

ముఫ్తీ ముహమ్మద్ అహ్మద్ అలీ కాస్మీ

ఔలాద్ కీ తర్బియత్ వాలిదైన్ కా ఎహమ్ తరీన్ ఫరీజా హై. ఇస్లాం నె ఇస్ ఫరీజె కీ కమా హక్కహు అదాయిగీ కేలియె బడీ తవజ్జుహ్ దిలాయీ హై. ఇస్‌కీ ఎహమ్మియత్ కా అందాజా ఇస్ బాత్ సె లగాయా జా సక్తా హై కె ఔలాద్ కీ వి-లాదత్ సె లేకర్ బులూగ్ ఔర్ నికాహ్ తక్ కె సారె మరాహిల్ మెం ఇస్లామీ తాలీ-మాత్ మౌజూద్ హైం.

ఖుర్ఆన్ వ హదీస్ మెం ఫైలె హువె ఇన్ కీమ్తీ ఔర్ నిహాయత్ ఎహెమ్ ఎ-హ్కామాత్ వ తాలీమాత్ కొ ఓలమా నెం సాత్ మర్హలోం మెం తక్సీమ్ కర్కె బయా-న్ ఫర్మాయా హై జిస్ కొ పేషె నజర్ రఖ్నే సె ఇన్షాఅల్లాహ్ ఔలాద్ కీ తాలీమ్ వ తర్బియత్ ఇస్లామీ తర్జ్ పర్ ఆసాన్ హెూ జాయెగీ.

1) ఈమానీ తర్బియత్: అల్లాహ్ తాలా కీ తౌహీద్ ఔర్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కీ రిసాలత్ కొ దిల్ కె యకీన్ కె సాథ్ జబాన్ సె ఇజ్‌హార్ కర్నె ఔర్ ఆమాల్ సె సుబూత్ దేనె కా నామ్ ఈమాన్ హై. ఇస్ మెం బునియాదీ తౌర్ పర్ దొ బాతేం హైం. ఏక్ ఈమాన్ కా హాసిల్ కర్నా యానీ అల్లాహ్ తాలా ఔర్ ఉ-స్కె రసూలోం ఔర్ ఉన్ పర్ నాజిల్ కీ జానె వాలీ కితాబోం, అల్లాహ్ కె పైదా కి-యె హువె బె షుమార్ ఫరిష్తోం, మర్నె కె బాద్ దుబారా పైదా కియె జానె, హిసా-బ్ వ కితాబ్ ఔర్ జన్నత్ వ జహన్నమ్ వగైరా కొ బర్ హక్ జాన్‌నా ఔర్ మాన్-నా. దూస్రా అర్‌కానె ఇస్లాం హై. యానీ తమామ్ మాలీ ఇబాదతోం జకాత్, సద-కాత్ ఖుర్బానీ వగైరా ఔర్ తమామ్ బదనీ ఇబాదతోం రోజా, నమాజ్, హజ్ వగైరా కొ తస్లీమ్ కర్నా ఔర్ ఉస్ కొ అంజామ్ దేనా. బెహెరె హాల్ బచ్చోం కొ అకీదయె ఈమానీ పర్ మజ్బూతీ కె సాథ్ జమానా ఔర్ ఎహ్‌కామాతె ఇస్లామీ సె బా ఖబర్ కర్నా ఈమానీ తర్బియత్ కా తకాజా హై. (Contd in Next month)

GOOD NEWS FOR THE STUDENTS WHO HAVE SUCCESSFULLY COMPLETED THEIR SSC

Idara Ashraful Uloom Trust, Hyderabad has established a department **MAHADUL ASHRAF**

running successfully from six years in which SSC completed students pursue their 2 year intermediate & 3 year degree course along with five year alimiyat course simultaneously. Alhamdulillah, the first batch completed their graduation as well as their alimiyath (islamic Sciences)

INSHA ALLAAH

New Amissions are in progress for the academic year 2014-2015

Interested may contact on: 040-24556487, 9550789492

10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు ఒక శుభవార్త

ఇదారా అష్రఫుల్ ట్రస్ట్ హైదరాబాదు వారు మొదలపెట్టిన శాఖ **మాహదుల్ అష్రఫ్** ఏదైతే ఆరు సంవత్సరాలుగా నడుస్తూ ఉంది. అల్లాహ్ యొక్క దయ వల్ల ఇందులో SSCపూర్తి చేసిన విద్తార్థులు 2 సంవత్సరాల ఇంటర్మీడియట్ మరియు 3 సంవత్సరాల డిగ్రీతో పాటుగా ఆలిమియ్యత్ కోర్సు-ను కూడా పూర్తి చేస్తారు. అల్లాహ్ యొక్క కరుణా కటాక్షాలతో, ఈ సంవత్స-రము మా శాఖ యొక్క మొదటి బాచ్ తమ డిగ్రీతో పాటుగా ఆలిమియ్యత్-ను కూడా పూర్తి చేసుకుంది. ఇన్షాఅల్లాహ్, 2014-15 గానూ కొత్త అడ్మిష-న్లు జరుగుతున్నాయి. సంప్రదించదలిచిన వారు ఈ నెంబర్లపై ఫోను చేయగ-లరు 040-24556487, 9550789492

Printed, Published and Owned by Mohd Abdul Qavi, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad Colony, Hyderabad - 59
Published from Idara Ashraful Uloom Trust, 17-1-391/M/13, Khaja Bagh, Saidabad, Hyderabad - 59
Printed at Printline Printers, 3-6-753/1, Himayath Nagar, Hyderabad - 29. Editor: Mohammed Omar Farooq